నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
ఆదివారం | సెప్టెంబర్ 29, 2024 | www.navatelangana.com

రాజీ శాంతికి మార్గం

- 676 కేసులు పరిష్కారం
- ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రవీందర్



నవతెలంగాణ- దేవరకొండ

రాజీ అనేది శాంతికి ఉత్తమ మార్గమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మెన్ దేవరకొండ పి.రవీందర్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. క్రిమినల్ ,ఇతర కేసులు రాజీ కుదుర్చుకొని డబ్బు ,సమయాన్ని వృథా కాకుండా చేసుకోవచ్చు అన్నారు. 676 కేసులు రాజీ పడగా ,వాటిలో 6 క్రిమినల్ కేసులు మిగిలిన 670 సివిల్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె వి. ఎస్ .హరీష్ బాబు, జూనియర్ జడ్జి పొట్ట చెన్నయ్య, దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు, సిఐ నరసింహులు, లోక్ అదాలత్ సభ్యులు ఎస్. లోహిత్ రెడ్డి, సివి భాస్కర్ ,ఎల్కే దుర్గా, వి. రమేష్, న్యాయవాదులు ,తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ గిరిబాబు



నవ తెలంగాణ -డిండి

వ్యక్తిని హత్య చేసి, తీసుకొచ్చి పడేసిన ఘటన శనివారం డిండి మండలంలో చోటు చేసుకుంది.. డీఎస్పీ గిరిబాబు తెలిపిన వివరాల ప్రకారం ..డిండి మండలం చెర్కుపల్లి గ్రామ సమీపంలో వ్యక్తి శవం ఉందని సమాచారం రావడంతో డీఎస్పీ గిరిబాబు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేతెపల్లి మండలం కొప్పోలు గ్రామానికి చెందిన శ్రీపతి జగదీశ్(34)ను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి తాళ్లతో కాళ్లు, చేతులు కట్టేసి బాడీని డిండి మండలం చెర్కుపల్లి గ్రామశివారులో తీసుకొచ్చి పడేశారు. మృతున్ని ఎవరు చంపారనేది ఇంకా తెలియరాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. డీఎస్పీ వెంట సీఐ సురేష్, ఎస్సై బి.రాజు, చందంపేట ఎస్సై సతీష్, నేరెడుగొమ్ము ఎస్సై సతీష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

అధికారంలో వార్

- పట్టుకోసం నేతల పాట్లు
- గ్రూపులుగా చీలిన కాంగ్రెస్ కౌన్సిలర్లు
- తారాస్థాయికి చేరిన పోరు
- రసవత్తరంగా మారిన మిర్యాలగూడ రాజకీయం



రాజకీయ చైతన్యానికి పేరొందిన మిర్యాలగూడలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో పోటీ పడుతూ వచ్చింది. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలోనే కాంగ్రెస్ హవాను కొనసాగించిన ఈ నియోజకవర్గంలో నాయకుల పార్టీ ఫిరాయింపులతో ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. కాంగ్రెస్ కాస్తా గులాబీ మయంగా మారింది. పదేండ్లు అధికారంలో ఉన్న గులాబీ పార్టీ ఆ పార్టీ నేతనే ఎమ్మెల్యేగా ఉండడంతో రాజకీయ చక్రాన్ని తిప్పారు. ఆ సమయంలో పట్టు కోసం పాకులాడిన కాంగ్రెస్ గత ఎన్నికల్లో గెలవడంతో మళ్లీ అధికారంలో వార్ మొదలైంది. పాత, కొత్త అనే నినాదంతో నాయకులు ఎవరికి వారే యమునా తీరేగా వ్యవహరిస్తున్నారు.కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే నియోజకవర్గంలో తన పట్టుకోసం విశ్వ ప్రయత్నాలు చేస్తుండడంలో భాగంగా గతంలో తనకు వ్యతిరేకంగా పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరిన నాయకులను అణచివేసే పనిలో రాజకీయ చక్రం తిప్పుతున్నారు. ఈ నేపథ్యంలో మిర్యాలగూడలో అధికార పార్టీలోనే రోజుకో పరిణామం చోటు చేసుకోవడంతో ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గానికి ఆయువు పట్టుగా ఉన్న మిర్యాలగూడ పట్టణం 48 వార్డులు, సుమారు 90వేల ఓట్లు కలిగి ఉంది. గెలుపు ఓటములను నిర్ణయించే ఈ పట్టణంలో అధికార పార్టీలోనే ఎమ్మెల్యే, చైర్మెన్లు పట్టుకోసం పాకులాడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ తరుపునగెలవడంతో అతని తరుపున సుమారు 18 మందికౌన్సిలర్లు గత మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందారు .దీంతోపాటు ఒక బీఆర్ఎస్ కౌన్సిలర్, మరోకౌన్సిలర్ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌లో చేరడంతో ఎమ్మెల్యే వర్గంలో కౌన్సిలర్ల సంఖ్య 20కు చేరుకుంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ చేతిలో ఉన్న మున్సిపాలిటీ పాలకవర్గం చైర్మెన్‌తోపాటు అతని వర్గానికి చెందిన 13మంది కౌన్సిలర్లు ఎంపీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరారు. వీరి చేరికను ముందుగానే వ్యతిరేకించినప్పటికి , బడా నాయకుల సూచనల మేరకు పార్టీలో చేర్చుకున్నారు. అప్పటి నుంచే అసలు కథ మొదలైంది.

మున్సిపాలిటీలో ఆధిపత్యం కోసం ఎమ్మెల్యే పట్టు..

గత అసెంబ్లీ వరకు బీఆర్ఎస్‌లో ఉన్న చైర్మన్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌లో చేరారు. అప్పటివరకు ఎమ్మెల్యే వర్సస్ చైర్మన్‌గా రాజకీయం సాగింది. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే ప్రస్తుత కౌన్సిల్ సభ్యుల్లో కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు చైర్మెన్ అనేక ఇబ్బందులు పెట్టారనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు ఆ కౌన్సిలర్ ఎమ్మెల్యే కావడంతోతనకు వ్యతిరేకంగా ఉన్న చైర్మెన్‌ను రాజకీయంగా ఇబ్బందులు పెట్టి కక్ష తీర్చుకుంటున్నారని ప్రచారం నడుస్తున్నది. . 15 ఏండ్ల మున్సిపాలిటీలోఏకచత్రాదిపత్యాన్ని నడిపించిన చైర్మెన్ ఇప్పుడు నామమాత్రపు ప్రజాప్రతినిధిగా మారిపోయారు. మున్సిపల్ సిబ్బందితోపాటు అధికారులు సైతం అతని మాట చెల్లుబాటు కాకుండా కట్టడి చేశారనే ప్రచారం కూడా ఉన్నది.అంతా తనకనుసనల్లోనే నడవాలని ఎమ్మెల్యే హుకుం జారీ చేసినట్లు సమాచారం.దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వార్ నడుస్తుంది.

సభా వేదికలపై అవమానం- దూరంగా చైర్మెన్

ఇటీవల కాలంలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, చైర్మెన్ మధ్య వార్ జరుగుతున్నట్లు అక్కడ జరుగుతున్న సంఘటనల పట్ల అర్థమవుతుందనిపలువురు ఆరోపిస్తున్నారు. సభా వేదికలపై ప్రథమ పౌరుడైన చైర్మెన్‌ను పిలవకుండా అవమానపరిచినట్లు ఆరోపణలున్నాయి.ఆగస్టు 15న ఎన్ఎస్పీ క్యాంపు మైదానంలో వంద అడుగులు జాతీయజెండాను ఎగురవేయగా అక్కడికి హాజరైన చైర్మెన్‌ను సభా వేదికపైకి పిలవకపోవడంతో అవమానానికి గురయ్యాడు. దాన్ని దృష్టిలో ఉంచుకోని ఆ కార్యక్రమం నుంచి వెళ్లిపోయిన తరువాత వేదికపై చైర్మెన్‌ను పిలవడం పట్ల ప్రజలు చర్చించుకున్నారు. ఇటీవల వై జంక్షన్ వద్ద రూ.150కోట్లతో ఏర్పాటు చేయనున్న ఫ్లైఓవర్ల బ్రిడ్జి నిర్మాణ పనుల శంకుస్థాపనకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరుకాగా ఆ వేదికపై ఉన్న ఫ్లెక్సీలో చైర్మెన్ ఫొటోను ప్రత్యేకంగా ఓ బాక్స్‌లో వేసి అతికించినట్లు ఉండడంతో పలువురు చర్చించుకున్నారు. ఆ కార్యక్రమానికి చైర్మెన్ గైర్హాజరయ్యారు. గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే మున్సిపాలిటీలో చైర్మెన్‌కు తెలియకుండానే మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అందులో సబ్ కలెక్టర్‌ను ఆహ్వానించి సమస్యలను చెప్పుకోవాలని పరిష్కరిస్తామని, పట్టణాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లి నెంబర్‌వన్‌గా మార్చాలని సూచనలుచేశారు. ఆ సమయంలోనే చైర్మెన్ మాటను ఎవరూ వినవద్దని, తాను చెప్పిన విధంగానే చేయాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశించినట్లు సమాచారం. దీంతో చైర్మెన్ రెండు రోజుల తరువాత శుక్రవారం అత్యవసరంగా సాధారణ సమావేశం నిర్వహించారు. కౌన్సిల్ సభ్యులను ఆహ్వానించగా ఎమ్మెల్యే వర్గానికి చెందిన కౌన్సిలర్లు ఎజెండా లోప భూయిష్టంగా ఉందని వాకౌట్ చేసి వెళ్లిపోయారు. వీరితోపాటు అటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా వాకౌట్ చేయడంతో సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. రోజు జరుగుతున్న పరిణామాలతో వీరి మధ్య జరుగుతున్న వార్‌పై ప్రధానంగా చర్చ జరుగుతుంది.



కాంట్రాక్ట్ ,అవుట్‌సోర్సింగ్ కార్మికులకు..

కనీసన వేతనమివ్వాలి

- కలెక్టరేట్ ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ క్యాజువల్ టెంపరరీ డైలీ వేజ్ అప్రెంటిస్ హెూమ్ బేస్డ్, వివిధ స్కీముల్లో, ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కార్మికులకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద సృష్టిస్తున్న కార్మికులకు, అనేక సేవలందిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నాయని విమర్శించారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం 26 వేల వేతన ఇవ్వాలని ఉన్న అనేక రంగాలలో కార్మికులకు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా ప్రభుత్వాలు మొద్దు నిద్ర పోతున్నాయని విమర్శించారు. చట్టబద్ధంగా కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ బోనస్ గ్రాడ్యుటి ఇవ్వాలని చట్టాలు ఉన్నా ప్రభుత్వాలు యజమానులు కలిసి అమలు చేయడంలేదన్నారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాల రాసిందని లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ ధర్నాకు జిల్లా నుండి అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ,ఎస్. సైదాచారి, వరికుప్పల ముత్యాలు, బొంగరాల మల్లయ్య వివిధ యూనియన్ల నాయకులు పల్లె నగేష్, ఆర్. శ్రీనివాస్, అరుణ, పెద్దమ్మ మేకల స్వామి, చింత సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **త్రిపురారం :** మండల విద్యాధికారిగా బాలాజీ నాయక్ సేవలు అభినందనీయమని ఉపాధ్యాయులు కొనియాడారు శనివారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఎంఈఓబాలాజీ నాయక్ ను త్రిపురారం నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన రవి మండలంలోని ఉపాధ్యాయులు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు
- **చిట్యాల :** షిరిడీ సాయి బాబా జన్మదినోత్సవం వేడుకలను మండలంలోని వట్టిమర్తి శివారులో రహదారి పక్కన గల శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయం లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన చతుర్ముఖ సాయిబాబా విగ్రహాన్ని దాతలు ఇమ్మడి రమేష్, బత్తుల ఉషయ్య ఇమ్మడి వెంకన్న, ఉప్పల కోటయ్య వడ్డెగోని నర్సింహ ఆవిష్కరించారు. ఇమ్మడి వెంకన్న,చంద్రకళ దంపతులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సాయి గురు కె వి బి స్వామి, సాయి పురోహిత్ పీవీరమణ మూర్తి,సేవకులు, తదితరులు పాల్గొన్నారు.
- మండలంలోని గుండ్రంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త జోగు కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులకు శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూ.21వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
- **నకిరేకల్:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం ఉదయం విదేశీ పర్యటనకు బయలుదేరారు. పర్యటనలో భాగంగా లండన్‌కు వెళ్లారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే వీరేశంకు శంషాబాద్ విమానశ్రయంలో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం కార్యకర్తలకు అభివాదం చేశారు.
- **పెద్దవూర :** అంగన్వాడీ కేంద్రాలలోనే నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని అనుముల ప్రాజెక్టు మహిళాశిశు సంక్షేమ చలకుర్తి సెక్టార్ సూపర్ గౌసియా బేగం వైజర్ అన్నారు. శనివారం మండలం లోని నాయిన వానికుంట అంగన్వాడీ కేంద్రం లో టీచర్లుకు నిర్వహించిన సెక్టారు సమావేశంలో రిజిస్టర్లు పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీచర్లు అంజమ్మ, నారాయణమ్మ, రమణ, పద్మ, శారద, లక్ష్మి, శాంతమ్మ ఉమ,యాదమ్మ వరలక్ష్మి పాల్గొన్నారు.
- **దేవరకొండ :** మున్సిపల్ శాఖ అధికారులు రోడ్లపై తిరిగే వీధి కుక్కలను పట్టుకొని,వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ తెలిపారు.వీధి కుక్కలను యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించి వ్యాక్సినేషన్ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. కుక్కల ఆరోగ్యం మెరుగుపడ్డాక తిరిగి వదిలేస్తామన్నారు.
- **చింతపల్లి :** మండలకేంద్రంలో శనివారం గుర్రం జాషువా జయంతి సందర్భంగానిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో మండల నూతన విద్యాశాఖ అధికారి అంజయ్యను టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి , కోట్ల యాదగిరి,మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు , మండల నాయకులు గనిమల్ల శ్రీరాములు సిలువేరు నారాయణ గోన దేవకుమార్ డి.సుందరయ్య , వై శ్రీరాములు డి .నరసింహ ,హనుమంతు నాయక్ ,ఆనంద్ బాబు ,కే మోహన్, విశ్వనాథ్, వీ.టి నగర్ ప్రధానోపాధ్యాయులు .కృష్ణమ్మ , చింతపల్లి మండల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమావత్ లక్ష్మీ ,తదితరులు పాల్గొన్నారు.
- చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన కొంగ రామచంద్రం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి రూ.5వేలఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట ఆ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, ముత్తయ్య, దేవయ్య ఉన్నారు.
- **కేతపల్లి :** మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గూడపూరి రోశయ్య ఇటీవల విద్యుద్ఘాతంతో మృతిచెందారు. శనివారం టీపీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ అతని దశదినకర్మలో పాల్గొని చిత్రమటానికి పూలమాల వేసి నివాళులర్పించారు రూ .5వేల ఆర్థిక సహాకం అందజేశారు. అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ పాల్వాయి వెంకన్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కపాక పెద్ద వెంకన్న ,పాల్వాయి విద్యాసాగర్, కొండ అశోక్ కొ,ండ కృష్ణ , వీరయ్య వెంకన్న, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.
- **మిర్యాలగూడ :** పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో లోకదాలత్ జరగగా అక్కడికి వచ్చిన కక్షిదారులకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పులిహోర, వాటర్ బాటిళ్లు అందజేశారు. సుమారు 350 మందికి అందజేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్ ఉపదక్షిలు కర్నాటి రమేష్, క్లబ్ ఆధ్యక్షులు లింగయ్య, జనరల్ సెక్రటరీ బీఎం నాయుడు, మాధవ రెడ్డి గుండా గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ధరలను అదుపు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ- చిట్యాల

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో శనివారం జరిగిన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ధరలు తగ్గినా దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించలేదన్నారు. ప్రజల నుంచి రెండు లక్షల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నలుబై రెండు లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ జరుగుతుందని ప్రభుత్వం చెప్పినా ఆచరణలో ఇరువై రెండు లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఇంకా ఇరవై లక్షల మంది రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు భరోసా ఎకరాకు పదిహేను వేల రూపాయలు ఇస్తామన్న వాగ్దానం అతీగతీ లేదని అన్నారు. అంతకుముందు పార్టీ నాయకురాలు సంధ్యారాణి జెండాను ఆవిష్కరించారు. రుద్రవరం మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు చొప్పరి లింగయ్య, గుండాల యాదయ్య, మాజీ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి, పాలమాకుల అర్జున్, చొప్పరి అంజయ్య,పోతులూరి, లింగయ్యచారి, బొబ్బిలి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారి మారినా.... పేరు మారలేదు

- నిర్లక్ష్యం పై మండిపడుతున్న ప్రజలు
- వెంటనే మార్చాలని డిమాండ్



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారి గత జూన్ 23న బదిలీపై గాంధీ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్‌గా వెళ్లి సుమారు మూడు నెలలు గడిచింది. ఆమె స్థానంలో మెడికల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గా ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన హెచ్ఓడి డాక్టర్ రాధాకృష్ణ నెల రోజులు బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం పాతాలజి విభాగానికి చెందిన హెచ్ ఓ డి డాక్టర్ శ్రీవాణి ప్రస్తుతం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గా కొనసాగుతున్నారు. అయినప్పటికీ మెడికల్ కళాశాల సమాచార హక్కు చట్టం - 2005 బోర్డుపై ఇంకా పేరు మారలేదు. నేటికీ అప్పిలేట్ అధికారి డాక్టర్ రాజకుమారి అనే ఉంది. అదేవిధంగా సహాయ సమాచార అధికారి పేరు కూడా నేటికీ మార్చలేదు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆఫీసు సూపరింటెండెంట్ అయినా ఎంఏ. సలాం మెడికల్ కళాశాలలో గత ఐదు నెలల క్రితం వరకు విధులు నిర్వర్తించి తిరిగి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆఫీసు సూపరింటెండెంట్ గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. కాగా ఆ బాధ్యతలను మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ అయిన శ్రీలత కు ఇచ్చారు. అయితే అధికారులు మారి నెలలు గడిచిన సమాచార హక్కు చట్టం - 2005 బోర్డుపై పేర్లు మార్చకపోవడం పట్ల జిల్లా ప్రజలు, సామాజిక కార్యకర్తలు, సమాచార హక్కు చట్టం కార్యకర్తలు ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన లేకనా.. లేదా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అధికారులు కావాలనే ఇలా చేస్తున్నారా అని మండిపడుతున్నారు. ఇలా అయితే ప్రజలకు అధికారులకు తత్స సంబంధాలు ఎలా కొనసాగుతాయని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మెడికల్ కళాశాల అధికారులు తక్షణమే సమాచార హక్కు చట్టం - 2005 బోర్డుపై అధికారుల పేర్లను మార్పు చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండే ఫోన్ నెంబర్లు మాత్రమే అందులో ఉంచాలని కోరుతున్నారు.

వీధి వ్యాపారులను ఖాళీ చేయించొద్దని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పట్టణంలోని సబ్ కలెక్టరేట్ కార్యాలయ చుట్టుపక్కల చిరు వ్యాపారాలు చేసుకునే వారిని ఖాళీ చేయించవద్దని కోరుతూ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్, బీఎంపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్యలు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పేదలు ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నారని వారిని ఇప్పుడు ఆకస్మికంగా ఖాళీ చేయమంటే ఎక్కడికి వెళ్లాలన్నారు. అధికారులు వ్యాపారస్తులను ఖాళీ చేయించవద్దని వారు కోరారు. కార్యక్రమంలో మహేష్, ఇస్మాయిల్, అజ్జు, మోహన్, రాజు, సురేష్, తులసి, సువర్ణ, శ్రీనివాస్, కాజా తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కనగల్లు మండలం ఎడవల్లి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ మహాసభ కానుగు లింగస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా అమలు అమలు జరపడంలో ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు రుణమాఫీ 60శాతంకు మించి జరగలేదన్నారు. కుంటి సాకుల పేరుతో 40శాతం మందికి ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. రైతు భరోసా అమలు చేయకపోవడంతో రైతులు అప్పుల భారిన పడుతు న్నారన్నారు. వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కోరారు. వరి పంట కోతకు వస్తుండడంతో వెంటనే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలని, తగిన మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేయాలని , అన్ని రకాల ధాన్యానికి 500 బోనస్ ఖరీఫ్ నుండే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యదర్శిగా పర్సనబోయిన శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పాల్గొని మాట్లాడారు. కణగల్ మండల నాయకులు కానుగు లింగస్వామి సుల్తానా, అక్రమ్, శాఖ కార్యదర్శి కొర్విబిక్షం, నాగయ్య, రవి, సత్తయ్య ధనమ్మ,కర్రయ్య,చంద్రయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి

మిర్యాలగూడ : గ్రామీణ సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో సీపీఐ(ఎం)శాఖ మహాసభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు ఐక్యంగా ఉండి గ్రామీణ ప్రాంతాలలో సీపీఐ(ఎం) పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యదర్శిగా దయానంద్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దామరచర్ల మండల కార్యదర్శి వినోద్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎస్ పాపా నాయక్, రైతు సంఘం నాయకులు బి కోటిరెడ్డి, మండల కమిటీ సభ్యులు విజయ్ ,ఎస్ కే సుభాని, పాక గోపి, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



క్లాక్‌టవర్



క్లాక్‌టవర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పట్టణ కేంద్రంలో సూర్య కిరణ్ మానసిక వికలాంగుల బాలుర పాఠశాలలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం షహీద్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరి కంభం ఎక్కిన మహనీయుడు భగత్‌సింగ్ అన్నారు. డీవైఎఫ్ఐగా భగత్‌సింగ్ కలలుగన్న సమాజం కోసం యువతను చైతన్య పరుస్తూ విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరాటం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తీక్, గుండాల నరేష్ ,నాయకులు కార్లపూడి రాము, గద్దపాటి రఘువరన్, జగదీష్ సుకుమార్, కిరణ్, రావణ్, అశోక్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ లు మాట్లాడుతూరవిఅస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ స్ఫూర్తితో భవిష్యత్తులో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, స్పందన, పావని, కిరణ్,సాయి,సందీప్, సంజయ్,బన్ని, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలు చేపడ్తామని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శులు సైదా నాయక్, వదూద్ అన్నారు. ఆయా సంఘాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీ గర్ల్స్ హాస్టల్లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమాలు చేపడ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న అనిల్ ఉపేందర్ స్వామి కళ్యాణ్ హరి వినోద్ గాయత్రి , మమత ,మధులత, ఇందు ,భవాని ,అంజలి పాల్గొన్నారు.

నకిరేకల్: భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కత్తుల సాయి కిరణ్, ముస్కు శ్రీనాథ్ , బషీపాక గణేష్, అజయ్, చరణ్ పాల్గొన్నారు

సీపీఐ(ఎం) అనాజిపురం, దోసపహాడ్ శాఖల ఎన్నిక

నవతెలంగాణ-పెన్‌పహాడ్





మండలంలోని అనాజీపురం, దోసపహాడ్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన సీపీఐ(ఎం) మహాసభలు వెంపటి లక్ష్మయ్య, లక్కపాక ముత్తయ్య, కొండేటి రాములు అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ పాల్గొని మాట్లాడారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. భోగరాజ్ శ్రీకాంత్, ఎంపటి లక్ష్మయ్యలు అనాజీపురం, దోసపహాడ్ గ్రామాల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో నూతన కార్యదర్శులుగా ఎన్నికైన భోగరాజ్ శ్రీకాంత్, ఎంపటి లక్ష్మయ్యలకు జిల్లా, మండల కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | సెప్టెంబర్ 29, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ఆకస్మికంగా సం దర్శించారు. ఓపి రిజిస్టర్‌ను, ఎఎంసి వార్డులను పరిశీలించారు. టీ హబ్ పరిశీలించి సిబ్బంది వివరాలు తె లుసుకున్నారు. రక్త పరీక్షలు కేంద్రాన్ని రేడియాలజీ అల్ట్రా స్కాన్ రోజుకు ఎన్ని జరుగు చున్నవో తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సెంట్రల్ డ్రగ్ స్టోర్ కోసం ఈ సందర్భంగా స్థలాన్ని పరిశీలించారు. సదరం క్యాంప్ సర్టిఫికెట్ల విషయంలో పలు ఆరోపణలు వస్తున్నాయని అక్రమాలపై విచారణకు ఆదేశించినట్టు తెలిపారు సదరం క్యాంపు నిర్వహణ సర్టిఫికెట్ల జారీ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు.

కాంట్రాక్టు ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- నెమ్మాది వెంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం రాంబాబు లు అన్నారు.శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ శాఖల్లో,ప్రభుత్వా రంగ సంస్థలైన ఆర్టీసీ, విద్యుత్, ఇతర కార్పొరేషన్ లో వేల సంఖ్య లో కాంట్రాక్టు ఉద్యోగుల ను పర్మినెంట్ చేయకుండా దశాబ్దాల తరబడి పని చేసిన కనీస వేతనాలు అమలు చేయక పోవడం అన్యాయం అన్నారు.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా షెడ్యూల్ పరిశ్రమ లలో కనీస వేతనాలు సవరించకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం కార్మికులను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు... కార్మిక చట్టాలను అమలు చేసి పిఎఫ్, ఐఎస్ఐ, బోనస్, గ్రాట్యూటి అమలు చేయాలని, అపాయ్మెంట్ లెటర్,గుర్తింపు కార్డులు, పే స్లిపులు ఇవ్వాలని 8గంటల పని అమలు చేయాలని, అదనపు పనికి అదనపు వేతన చట్టం ప్రకారం డబుల్ ఇవ్వాలని వలస కార్మికులకు 1979అంత రాష్ట్ర చట్టం అమలు చేయాలని, మహిళకు రెస్ట్ రూమ్ లు పసి పిల్లలకు క్రెచ్ సౌకర్యం కల్పించాలని లైంగిక వేదింపులు అరికట్టాలని లేబర్ కొడులని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు సాయి, లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.... కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట



పెంపుడు కుక్కలను తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక తాళ్లగడ్డ లో గల ప్రాంతీయ పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు నిర్వహించే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెంపుడు జంతువుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని పేర్కొన్నారు. మున్సి పాలిటీలో ఉన్న పెంపుడు కుక్కల యజమానులు తమ పెంపుడు కుక్కలను రిజిస్ట్రేషన్‌చేయిం చుకోవాల్సిందిగా కోరారు. దీనికిగాను సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ జిల్లా పశుసంవర్ధక వైద్యాధికారి రిజిస్ట్రేషన్ కోసం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ జానయ్య, డాక్టర్ వెంకన్న ,డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సంతోష్ ,డాక్టర్ నాగేంద్ర , పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాలి ఫోనిక్స్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన డీఈఓ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలం విద్యా వనరుల కేంద్రం నందు నిర్వహిస్తున్న జాలి ఫోనిక్స్ శిక్షణా కార్యక్రమాన్ని శనివారం జిల్లా విద్యాధికారి కే అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల నైపుణ్యాన్ని పెంపొం దించడానికి అత్యంత ప్రజాదరణ పొందిన , సమర్ధ వంతమైన వ్యూహాలలో జాలి ఫోనిక్స్ ఒకటి అన్నారు. ఇది పిల్లల ఆంగ్ల అక్షరాస్యతను మెరుగుపరచడానికి సమర్థవంతమైన మార్గం అని అన్నారు. కావున ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పాఠశాలలోని విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, మండల నోడల్ అధికారి డి.శ్రీనివాస్, తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భగత్ సింగ్ కలలు గన్న స్వాతంత్ర్య ఫలాలు నేటికీ యువతకు అందకపోవడం బాధాకరమని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ సూర్యాపేట పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శనివారం షాహీద్ భగత్ సింగ్ 117వ జయంతి ని పురస్కరించుకుని డి మార్ట్ సెంటర్లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బూర సైదులు, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు నిమ్మల ప్రభాకర్ పట్టణ కోశాధికారి తాళ్ల సైదులు, నవీన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

చోరీకేసులో ఇద్దరు అరెస్టు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని పశువుల సంతలో చోరీకి పాల్పడుతున్న ఇద్దర్ని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.10,50,000 స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రవి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిమచారు. ఈ నెల 16న తాజుద్దీన్ అనే వ్యాపారి పశువుల బేరం కోసం పట్టణంలోని పశువుల సంతకు వచ్చాడు. తన వెంట తెచ్చుకున్న పది లక్షల యాభై వేల రూపాయలు తన వాహనంలో పెట్టి పశువులను బేరం మాట్లాడుకున్నాడు. అనంతరం డబ్బులు చూసుకునేసరికి లేకపోవడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని వెంటనే పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు లో భాగంగా తాజుద్దీన్ డీసీఎం డ్రైవర్లు కోదాడకు చెందిన జావిద్,హయత్ అలీ లు డబ్బును దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు.ఈ క్రమంలో వారి వద్ద నుండి పది లక్షల యాభై వేల రూపాయలు రికవరీ చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.ఈ సమావేశంలో సిఐ రాజశేఖర్, ఎస్సై కుశవలయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-మద్దిరాల



సత్తెమ్మ మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు.శనివారం అనారోగ్యం తో మృతి చెందిన సత్తెమ్మ భౌతిక దేహం పై ఎర్ర జెండా వేసి జోహార్లు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి కొత్తపల్లి లో కమ్యూనిస్టు పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేశారనీ అన్నారు. సత్తెమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సత్తెమ్మ మృతికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరపున సంతాపం సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ గ్రామ శాఖ నాయకులు బొబ్బిలి మీనయ్య,వెంపటి మల్లయ్య,ఎల్లయ్య,ఉబ్బని వీరయ్య,బ్రహ్మం, మురళి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా బాధితులకు అండగా ఉంటా

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు బాధితులందరికి అండగా ఉంటానని మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక 42, 43 వార్డులలో బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎంతో కష్టపడి ఇల్లులు కట్టుకున్న పేదవాళ్ల ఇల్లులు కూలగొట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కరెక్టు కాదని అభిప్రాయపడ్డారు. పేదవాళ్లు రూపాయి రూపాయి వెనకేసుకుని గుడిసెలలో ఉంటూ ఈరోజు వాళ్లు సొంత నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. పేదవాళ్ల ఇల్లు కూలగొడుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఇవన్నీ కూడా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లేనని మళ్లీ అదే ప్రభుత్వం వచ్చి ఇళ్లను వాళ్లే కూలగోడుతున్నారని పేర్కొన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ చేయించుకుని, మున్సిపల్ నల్ల కలెక్షన్లు పెట్టించుకుని, రోడ్లు వేయించుకొని ఒక వీధినే ఏర్పాటు చేసుకున్న వాళ్లను రోడ్డున పడేయడం ఇది ఎంతవరకు కరెక్ట్ అని మండిపడ్డారు. వెయ్యి కోట్ల ప్రజల ఆస్తి నష్టం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.హైడ్రా పేరుతో సూర్యాపేట సహా రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న సర్వేలు, కూల్చివేతలతోకాంగ్రెస్ ప్రభుత్వం పాములా బుసలు కొట్టి విధ్వంసం సృష్టిస్తుందని విమర్శించారు.బాధ్యత లేకుండా అర్థంలేని పనులతో ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ శాఖలు అనుమతులిచ్చాకె ప్రజలు అక్కడ నివసిస్తున్నారని చెప్పారు.ఇప్పుడు ఎఫ్ టీ ఎల్ , బఫర్ జోన్ల సర్వే , కూల్చివేతలు అంటూ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ట్యాంకు బండ్ ఉన్న ప్రాంతాల్లో కూడా అనవసర భయాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు.ప్రాణం పోయినా ప్రభుత్వ దుర్మార్గాన్ని అడ్డుకుంటామని ప్రజల పక్షాన నిలబడతామని తెలిపారు.తక్షణమే చెరువుల ఎఫ్ టీ ఎల్ , బఫర్ జోన్ల పై శాస్త్రీయ నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు.త్వరలోనే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారితో మాట్లాడి ఎటువంటి అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ పుట్ట కిశోర్, నాయకులు గండూరి ప్రకాష్, జీడి బిక్షం, సంజీవ్ నాయక్, అంగిరేకుల నాగార్జున, గుర్రం సత్యనారాయణ రెడ్డి,కౌన్సిలర్లు భాష, జహీర్,తాహెర్,లవకుశ,మద్ది శ్రీనివాస్ యాదవ్, సురేష్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి, అనిల్ రెడ్డి,గాలి సాయి పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

- ఎమ్మెల్యే మందుల సామెల్

నవతెలంగాణ-నూతనకల్



కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీచేసి మాట్లాడారు. త్వరలోనే ఆరు గ్యారెంటీ లో భాగమైన మహిళలకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం మహిళలు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి ,తహసీల్దార్ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డినాయకులు కట్ట మల్లారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి మండల ఉపాధ్యక్షులు తోణుకులూరు సైదులు గౌడ్ ,చురుకంటి చంద్రారెడ్డి, పాల్వాయి నాగరాజు ,దరిపెల్లి వీరన్న, మేంచు చక్రయ్య, బొడ్డుపెల్లి అంజయ్య, పసుల అశోక్ యాదవ్, బత్తుల వెంకట నర్సు, గూగులోతు కృష్ణ నాయక్, పగిళ్ల అశోక్ రెడ్డి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు .

పీఏసీఎస్ మహాజన అర్ధవార్షిక సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రం ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘం (తొండ) కార్యాలయంలో శనివారం మహాజన స మావేశం అధ్యక్షులు పాలెపు చంద్రశేఖర్ అధ్యక్షతన మహాజన అర్ధవార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా సీఈవో విజయకృష్ణారెడ్డి ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతు పంటల కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి రైతులకు సహకార సంస్థ వారధి లాగా పనిచేస్తున్నాయన్నారు. రైతు రుణాల విషయంలో కూడా సహకార సంఘాలు ఎంతో తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గుంటకండ్ల అశోక్ రెడ్డి,లావుడ్యా రంజా నాయక్, బానోత్ కిష్టు నాయక్, రావుల సత్తయ్య, లోడే అవిలయ్య, వజ్జ శంకరయ్య, వంగాల స్వర్ణలత, సంఘ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద శాంతియుతంగా విద్యార్థి మహా గర్జన సభను నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను, విద్యార్థులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నాయకులు, విద్యార్థులు నిర్వహించిన అర్ధనగ్న ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల కపట ప్రేమ చూపిస్తుందన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుండా అరెస్టులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రంలో గత ఆరున్నర సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల కు పైగా స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టిన విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, నాయకులు సుమన్, శ్రీను, రవి, మహేష్ ,గోపి, శివ, విగ్నేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మోతే : విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద శాంతియుతంగా విద్యార్థి మహా గర్జన సభను నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను ,విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి వినయ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్లు పైగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు మధు రవి వేణు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **నేరేడుచర్ల:** మండలం పరిధిలోని 19 గ్రామ పంచాయతీల ఫైనల్ ఓటర్ లిస్ట్ వార్డుల వారీగా శనివారం గ్రామపంచాయతీ నందు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి సోమసుందర్‌రెడ్డి మండల పంచాయతీ అధికారి జి హరిసింగ్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.
- **కోదాడటౌన్:** రేబిస్ రహిత ప్రపంచమే లక్ష్యంగా ప్రపంచ రేబిస్ దినోత్సవం వేడుకలను ప్రాంతీయపశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి. పెంటయ్య ఆధ్వర్యంలో కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలు, విద్యార్థులకు రేబిస్ వ్యాధిపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని క్రాంతి ఫౌండేషన్ స్కూల్ నందు నిర్వహించారు. అనంతరం కుక్కలకు రేబిస్‌టీకాలేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు,క్రాంతి ఫౌండేషన్ స్కూల్ ఫౌండర్ చైర్మెన్, ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస్, కార్యక్రమంలో తిప్పిరిశెట్టి రాజు, ప్రిన్సిపల్ రాపోలు శ్రీనివాస్ సిబ్బంది చంద్ర కళ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డిని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్ హైదరాబాదులోని డెయిరీ కార్పోరేషన్ ఆఫీసులో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ శ్రవణ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- కోదాడ మండలంలోని కొమరబండ గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పిలుపులో భాగంగా అరుణోదయ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 151 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రూప్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి,కామళ్ళ సైదులు, మద్దెల ప్రతాప్, మద్దెల వెంకన్న, రజనీ కుమార్, అనంతరావు, బొబ్బయ్య శీను తదితరులు పాల్గొన్నారు.
- **మఠంపల్లి:** మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ ఆలయానికి శ్రీ విభూషిత శ్రీ భాష్య కార్య సిద్ధాంత పీఠాధిపతులు(భీమవరం) శ్రీ శ్రీ శ్రీ రామచంద్ర రామానుజ జీయ్యర్ స్వామి వచ్చారు. ఈసందర్భంగా ఆలయం వారు మర్యాదలతో పూర్ణకుంభస్వాగతం పలికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకా ర్యక్రమంలో అనుభవంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజ యకుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు తూమాటి శ్రీనివాసచార్యులు, బద్రీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, రమణమూర్తి పాల్గొన్నారు.
- **మునగాల :** వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరుతూ శనివారం బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను, వయోవృద్ధులను తమ కుమారులు కోడళ్ళు సాధకపోవడంతో తిప్పలు పడుతున్నారని చెప్పారు.బస్టాండ్లలో, రోడ్ల వెంబడి, ఆశ్రమాలలో ఉండి అనారోగ్యాల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వయోవృద్ధుల సంరక్షణచట్టాన్ని గ్రామీణ ప్రాంతాలలో ప్రచారం చేసి వయోవృద్ధులను ఆదుకోనే విధంగా చర్యలూ తీసుకోవాలని కోరారు.
- **హుజూర్‌నగర్:** పట్టణంలోని తమ ఇండ్ల చుట్టూ ఉన్న పరిసరాలను ఇంటి ముందు భాగాలను గృహ యజమానులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు.శనివారం 20 వార్డులో స్వచ్ఛతహి కార్యక్రమంలో పాల్గొని చెత్తను తొలగించడం, నీటి నిలువలు లేకుండా శుభ్రం చేయడం, కాలువలను పరిశుభ్రం చేయడం వంటి కార్యక్రమంలో ఆయన పాల్గొని అనంతరం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ అమరబోయిన సతీష్, గాయత్రి, భాస్కర్, మున్సిపల్ కమిషనర్ యాకూబ్‌పాషా,శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఆర్పీలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో రసాభాస

- అవినీతి అర్చకున్ని తిరిగి తీసుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు ఆగ్రహం
- ఒక్క ఛాన్స్ ఇచ్చి చూద్దామన్న గ్రామ పెద్దలు
- ఒక్కొక్కటిగా అవినీతి చిట్టా సాక్షాలతో సహా విప్పడంతో అక్కడనుండి మెల్లిగా జారుకున్న సదరు పూజారి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయం ఎదుట 12వ వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశం రసాభాసగా మారింది. పలు అవినీతి ఆరోపణలతో గత రెండు నెలల క్రితం దేవాలయం నుండి తొలగించిన ఎరకేశ్వరాలయ పూజారి నందీశ్వర్ శర్మను తిరిగి తీసుకునేందుకు గ్రామ పెద్దలతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. గతాన్ని వదిలేసి ఒక అవకాశం ఇచ్చి చూద్దామని గ్రామ పెద్దలు అనడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయానికి వచ్చే విరాళాలలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడడంతో పాటు పూజలు, పలు సమస్యలతో మానసిక ఒత్తిడిలో ఉన్న భక్తుల బలహీనతలను వారి సమస్య తీవ్రతను బట్టి రూ 10 వేల నుండి లక్ష రూపాయల వరకు పూజలు, హోమాల పేరుతో వసూలు చేసిన్నట్లు సాక్షాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా దేవాలయానికి వచ్చే భక్తుల ఫోన్ నెంబర్లు తీసుకొని ప్రతినెల ఏదో ఒక కార్యక్రమం పేరుతో వసూలు చేసి, కమిటీకి ఇవ్వకుండా వాడుకున్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. 2016 జూన్ ఒకటో తేదీన చేతి సంచి, కట్టుబట్టలతో గ్రామానికి వచ్చిన సదరు పూజారి ప్రస్తుతం 12 ఎకరాల వ్యవసాయ భూమి, మూడు అంతస్తుల ఇల్లు, ట్రాక్టర్, కారు రెండు బైక్లు, ఇంట్లో ఉన్న అందరికీ ఐఫోన్లు ఎలా కొనుగోలు చేశారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇంత అవినీతికి పాల్పడ్డాడని తెలిసి మళ్ళీ అవకాశం ఇస్తే ఇంకా ప్రమాదకరంగా మారుతాడని అందరూ ముక్తకంఠంగా వ్యతిరేకించారు.

మంత్రి, మాజీ మంత్రిని ఏమార్చే ప్రయత్నం....


స్వతహాగా వాక్ చాతుర్యం కలిగిన సదరు పూజారి నందీశ్వర్ శర్మది ఖమ్మం జిల్లా కల్లూరు మండలం. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ది అదే గ్రామం కావడంతో అక్కడి గ్రామ పెద్దలతో వెళ్లి ఆయనను కలిసి పిల్లలమర్రి శివాలయాలను తానే అభివృద్ధి చేశానని, చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని మళ్లీ జరగకుండా చూసుకుంటానని, తిరిగి అదే దేవాలయంలో పూజారిగా అవకాశం ఇప్పించాలని కోరాడు. దీంతో సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి పొంగులేటి ఫోన్ చేసి అవకాశం ఉంటే పూజారిని తిరిగి తీసుకోవాలని కోరారు. దీంతో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి గ్రామ పెద్దలు సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామంలోని నిర్ణయం తీసుకోవాలని సూచించారు. లక్షల్లో అవినీతికి పాల్పడిన పూజారి మంత్రి పొంగులేటి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి లను ఏమర్చే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.

నందీశ్వర శర్మ కాదు.. నందయ్య

దేవాలయంలో పనిచేసిన పూజారి తన పేరు నందీశ్వర శర్మగా గ్రామస్తులకు భక్తులకు పరిచయం చేసుకోవడంతో పాటు దేవాలయ బోర్డులపై సైతం తన పేరును ప్రచురించుకున్నారు. కానీ నందీశ్వర శర్మ అసలు పేరు నందయ్య అని, వారి కుటుంబీకులు అసలు పూజారులే కాదని గ్రామస్తులు చెప్తున్నారు. పూజారిల కుటుంబం కాకపోవడంతో నందయ్యకు ముందు నుండే మద్యం, మాంసం అలవాట్లు ఉండేవని, దేవాలయంలో పని చేస్తూ దేవాలయంలో నివాసం ఉంటూ ఆ అలవాట్లను కొనసాగించ వద్దని ఎన్నోసార్లు హెచ్చరించినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినా అతని తీరు మారలేదని చెప్తున్నారు.

సమగ్ర విచారణ చేయాలి

2016 లో దేవాలయంలో పూజారిగా వచ్చిన నందయ్య రెండు మూడేళ్ల పని చేసిన తర్వాత పూర్తిగా డబ్బు సంపాదన పై దృష్టి పెట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొత్తం ఎన్ఆర్ఐ లను, వ్యాపారస్తులను పూజలు హెూమాలు పేరుతో భారీగా వసూలు చేశాడన్నారు. ఇంట్లో అందరి ఎకౌంట్ స్టేట్మెంట్ తీసి సమగ్ర విచారణ చేయాలని గ్రామస్తులు కోరారు.



విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెరగాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెరగాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులో ఉన్న తేజ విద్యాలయ పాఠశాలలో హరిత విప్లవ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించి మాట్లాడారు. జుల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల నుంచి భూమి నాయకులు (ఎర్త్ లీడర్స్)గా 6 నుంచి 10 వరకు ప్రతి తరగతికి ఇద్దరు చొప్పున (10) మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగుతుందన్నారు. దానిలో భాగంగా తేజ విద్యాలయ లో (10) మంది భూమి నాయకులను ఎంపిక చేసారు .10వ తరగతి నుంచి మనస్విని అక్షిత్. 9వ తరగతి నుంచి పుష్ప , కార్తీక్. 8వ తరగతి నుంచి హన్సిత, భగత్.7వ తరగతి నుంచి భాగ్యశ్రీ ,శ్రీనివాస్.6వ తరగతి నుంచి శ్లోక, వాసుదేవ లను ఎంపిక చేశారు. వీరికి దసరా తర్వాత పర్యావరణ అంశాల గురించి రంగారెడ్డి జిల్లా కడ్తాల్ నందు గల ఎర్త్ సెంటర్ నందు రెండు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ శంకరయ్య, సభ్యులు నగేష్, అనుదీప్, ప్రిన్సిపాల్ రమాదేవి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

శునకాల పెంపకం దారులు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి

- ప్రాంతీయ పశు వైద్యాధికారి డాక్టర్ భయగాని రవి ప్రసాద్ గౌడ్

నవతెలంగాణ-తుంగతుర్తి

పెంపుడు జంతువులు రేబిస్ వ్యాధి బారిన పడకుండా తప్పకుండా టీకాలు వేయించాలని తుంగతుర్తి ప్రాంతీయ పశువైద్యాధికారి డాక్టర్ భయగాని రవి ప్రసాద్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో లూయిస్ పాశ్చర్ వర్ధంతి సందర్భంగా జరుపుకునే రాబిస్ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పెంపుడు శునకాలకు ఉచితంగా రేబిస్ టీకాలు వేసి మాట్లాడారు.కుక్కలు, పిల్లి, ఎలుక వంటి పెంపుడు జంతువులు కరవడం,చొంగ కార్చడం వల్ల ఇతర జంతువులకు, మనుషులకు రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పెంపుడు కుక్క కరిచినా వెంటనే యాంటీవైరస్ టీకా వేయించుకోవడంతోపాటు సబ్బుతో కడిగి 15 నిమిషాల పాటు ధారాళంగా వచ్చే నీటి కుళాయి కింద ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్, పశువైద్య సహాయకుడు మహేందర్, సిబ్బంది బుచ్చిబాబు, గణేష్, శునకాల పెంపకందారులు వీరయ్య శ్రీనివాస్, నగేష్, మధు, శోభ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కోదాడటౌన్

వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉంటుందని, వేధింపులకు గురి చేస్తే కఠినచర్యలు ఉంటాయని జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు తెలిపారు.వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శనివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్యతో పాల్గొని మాట్లాడారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలపైనే ఉంటుందని తెలిపారు. వృద్ధులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని వారి బాగోగులు విస్మరిస్తే గిఫ్ట్ రూపంలో పిల్లలకు ఇచ్చిన ఆస్తిని ఆర్డీవోకు దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లో తిరిగి తల్లిదండ్రులు పొందవచ్చన్నారు. సీనియర్ సిటిజన్ చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం వయోవృద్ధుల సంరక్షణ చట్టానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.అక్టోబర్ 1న జిల్లాకేంద్రంలో జరిగే వయవృద్ధుల దినోత్సవానికి హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ నెలలో పుట్టినరోజు జరుపుకునే విశ్రాంత ఉద్యోగులను శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, జిల్లాఅధ్యక్షులు ఎస్.సుదర్శన్‌రెడ్డి,బొల్లు రాంబాబు, కాంపాటి నరసయ్య, రఘువర ప్రసాద్, అమృతరెడ్డి, జగన్మోహన్‌రావు, పోటు రంగారావు, శోభ, భిక్షం పాల్గొన్నారు.

విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీయాలి

- ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థికి కలెక్టర్ అభినందన

నవతెలంగాణ-కోదాడటౌన్

విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను వెలికితీయాలని కలెక్టర్ అన్నారు.కోదాడ పట్టణంలోని బాయ్స్ హైస్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎస్‌డి. సాదిక్ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో జిల్లా ప్రథమస్థానంలో నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా షీల్డ్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.కోదాడ ఎంఈఓ సలీంషరీఫ్ మాట్లాడుతూ కాగా జిల్లా స్థాయిలో తమ పాఠశాల విద్యార్థి ప్రథమస్థానంలో నిలవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు తమకున్న నైపుణ్యాలతో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.విద్యార్థి సాధిక్‌తో పాటు ప్రథమస్థానంలో నిలిచేందుకు ప్రోత్సహించిన జిల్లా సైన్స్ అధికారి లాం దేవరాజును అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం, వ్యవసాయ కళాశాల వారు సంయుక్త ఆధ్వర్యంలో 'యాసంగి వరికి ప్రత్యామ్నాయ పంటలు' అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ వెంకటేశ్వరరావు, ఏరువాకకేంద్రం శాస్త్రవేత్త మమత మాట్లాడుతూ గ్రామీణ భాగ స్వామ్య విశ్లేషణ ఏర్పాటు చేశామన్నారు. రైతులకు అధిక దిగుబడి మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ పద్మారెడ్డి, వ్యవ సాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శనివారం స్థానిక పురపాలక సంఘం ముందు మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. హైడ్రా మీద ఉన్న ముందుచూపు కార్మికుల సమస్యల పైన ఎందుకు లేదని ప్రశ్నించారు. కార్మికుల కనీస వేతనం ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని అక్టోబర్ 8న జరిగే చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ నంద మల్లయ్య, మున్సిపల్ కార్మిక నాయకులు పూదరి రామచందర్, రాజలింగం, నర్సింహ, యాదమ్మ, పెంబర్తి శాంతమ్మ ,కొమ్ము వరమ్మ,మంజుల, రేణుక,సత్యవతి, లక్ష్మి పాల్గొన్నారు.



నాన్‌పర్మినెంట్ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నాన్ పర్మినెంట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని,వారిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాన్ పర్మినెంట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శనివారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కలెక్టరేట్ ముందు పరిశ్రమల కార్మికులు,గ్రామ పంచాయతీ , మోడల్ స్కూల్, మిషన్ భగీరథ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఎన్ఎం కార్మికులు పెద్ద ఎత్తునధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండుతో కలిసి మాట్లాడారు.ప్రభుత్వరంగంలో 25 నుండి 30 ఏండ్లుగా పనిచేస్తున్నప్పటికీ నేటికీ ప్రభుత్వ ఉద్యోగుల రెగ్యులర్ చేయలేదన్నారు.దీనికి గ్రామ పంచాయితీ కార్మికులు నిదర్శనమని తెలియజేశారు.వెంటనే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని, జిల్లాలో గ్రామ పంచాయితీ , మోడల్ స్కూల్ వంట సిబ్బంది , అవుట్‌సోర్సింగ్, ఏఎన్ఎంలకు 5 నెలల నుండి 11 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, ఈ రంగంలో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు.అనేక పరిశ్రమలో కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, కార్మిక హక్కుల కోసం పోరాడితే కార్మికులను తొలిగిస్తున్నారని విమర్శించారు. ఎలాంటి పద్ధతులు పాటించకుండా బీబీనగర్ స్టెర్లింగ్ స్టోనెక్స్ ఇండస్ట్రీ లో కార్మికున్ని తొలగించారని వెంటనే కార్మికున్ని విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతిరెడ్డి, రాష్ట మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, జిల్లా సహాయకార్యదర్శి బోడ భాగ్యమాయ కృష్ణ,తుర్కపల్లి సురేందర్,గడ్డం ఈశ్వర్ మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు గంధమల్ల మాతయ్య,బందెలభిక్షం,పుప్పాల గణేష్,పోతరాజు జహంగీర్,జిల్లా నాయకులు యాదగిరి,నకిరేకంటిరాము,చెక్క రమేష్ , మల్లేశ్, తూటి వెంకటేశ్, రమ్య, స్వప్న, మంజుల,సరిత పాల్గొన్నారు.





చాడ నుండి పిట్టలగూడెం గ్రామం వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-మోటకొండూర్

మోట కొండూరు మండలం పిట్టలగూడెం గ్రామానికి చాడ బీటీ రోడ్డు నుండి పిట్టలగూడెం గ్రామం వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం తెలిపారు. పిట్టలగూడెం గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభ కాలియా గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం పిట్టలగూడెం గ్రామమన్నారు. ఈ గ్రామానికి కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం. స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు.గతంలో బీటీ రోడ్డు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పిట్టలగూడెం గ్రామ ప్రజలు చేసిన ఆందోళన పోరాటాల ఫలితంగా గత ఎమ్మెల్యే గారు రెండున్నర కోట్ల బడ్జెట్‌తో బీటీ రోడ్డు మంజూరు చేశారని, దాని పనులు రెండేండ్లవుతున్నప్పటికీ ప్రారంభం కాలేదన్నారు.సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు బొలగాని జయరాములు మాట్లాడుతూ పిట్టలగూడెం గ్రామంలో కనీస వసతులైన శ్మశానవాటిక స్థలం, గ్రామంలో మోరీల ఏర్పాటు, బాత్రూంలు ఏర్పాటు గాని, రోడ్ల వసతులు గాని సక్రమంగా లేవన్నారు.వాటి పరిష్కారం కోసం గతంలో చాలా ఆందోళనలు చేశారని, వాటిని స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కొత్త ప్రభుత్వంపై ఆశలతో కొత్త ప్రజాప్రతినిధులకు మద్దతు తెలిపారన్నారు.అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా తుమ్మల మల్లేశం, శాఖ సహాయ కార్యదర్శిగా కాలియ విజయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభలో కాలియ గోపాల్, కాలేయ యాకుబ్, చిన్న చందు, కాలియానాయక్, కలియ శంకర్, ఖాళీయా చంద్ర, పులి.జైపాల్, మల్లయ్య, అన్వర్, రవి, తుమ్మల వెంకటేష్, కాలియా రాజేష్, కాలియ రమేష్, కనకయ్య. శౌరయ్య ఆంజనేయులు, సత్తమ్మ, చిన్నమ్మ, అనసూర్య, జానమ్మ, జగ్గయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎం.తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని ఎం.తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు డిమాండ్ చేశారు.ఆ గ్రామంలో శనివారం ఆపార్టీ నాయకులు సల్ల ఐలయ్య అధ్యక్షతన సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామితో కలిసి మాట్లాడారు.తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక వలిగొండకు ఆత్మకూరుకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం అధికారులు వెంటనే నూతన బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.తుర్కపల్లి నుండి మొగిలిపాక వరకు అధ్వానంగా మారిన మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా మార్చాలన్నారు. తుర్కపల్లి నుండి తిమ్మాపురం వరకు అధ్వానంగా మారిన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు.తుర్కపల్లి నుండి సర్వేపల్లి వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన మెటల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని, తుర్కపల్లి నుండి పల్లెర్ల వరకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అర్హులై రేషన్ కార్డు లేని పేదలందరికీ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులను ఇవ్వాలని, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, ధాన్యానికి క్వింటాల్ కు రూ.3వేలివ్వాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, శాఖ కార్యదర్శి వెల్మకన్నె బాలరాజు ,మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ నాయకులు పలుసం స్వామి, రాధారపు మల్లేశం, బద్దం మల్లారెడ్డి, సల్ల రాజయ్య, పలుసం మచ్చ గిరి, ముంతస్వామి, తుమ్మల నర్సిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, పలుసం చంద్రమౌళి, వట్టిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యదర్శిగా పలుసం స్వామి ఎన్నిక

మహాసభ అనంతరం గ్రామశాఖ నూతన కార్యదర్శిగా పలుసం స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గౌరెల్లి,భద్రాచలం రోడ్డులో..

భూములు కోల్పోతున్నరైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గౌరెల్లి నుండి భద్రాచలం వరకు పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాల మీదుగా పోతున్న నాలుగులైన్ల రోడ్డులో అనేకమంది రైతులు భూములు కోల్పోతున్నారని, భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఉన్న రేటును రైతులకు చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) 10 గ్రామ శాఖ మహాసభ గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన ఆపార్టీ గ్రామ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ దేశానికి అన్నం పెడుతున్న రైతాంగం ప్రజల అవసరాల కోసం ప్రాజెక్టులు కట్టిన, కాలువలు తీసిన, రోడ్లు వేసిన తమ కుటుంబాలు మొత్తం భూమి మీద ఆధారపడి జీవిస్తున్న తమ భూములను ప్రభుత్వానికి ఇస్తున్న పరిస్థితి ఉందన్నారు.కానీ పాలకులు ఇదే అదునుగా భావించి రైతాంగం నుంచి సేకరిస్తున్న భూములకు మాత్రం సరైన నష్టపరిహారం ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఒక ఎకరానికి 2 కోట్ల రూపాయలకు పైగా భూమి ధర పలుకుతుంటే ప్రభుత్వం మాత్రము ప్రభుత్వ రేటు ప్రకారం రూ.7.5 లక్షలు ఉందని అందుకు రెండింతలు కలిపి ఎకరానికి 22 లక్షలా 50 వేల రూపాయల రేటు ఇస్తానని చెప్పడం కరెక్టు కాదన్నారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా పత్తి భిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభలో సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, అందెల జ్యోతి, గ్రామ శాఖ కార్యదర్శి పత్తి భిక్షపతి, సభ్యులు పైళ్ల గంగారెడ్డి, పైళ్లమల్లారెడ్డి, అందెల యాదయ్య, అందల అశోక్, పైళ్ల లావణ్య, బాత్క భిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.





డాక్టర్ బండారు సుజాత ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రభుత్వ విద్య బాగుపడితేనే విద్యలో అంతరాలు తొలగిపోతాయని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. శనివారం శాలిగౌరారం మండలం మాధవరం కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుగ్గోజు రామలింగా చారి పదవి విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన నూతన పెన్షన్ విధానం ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డి ఎ లను తక్షణమే విడుదల చేయాలని, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, నూతన డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలన్నారు. గత బదిలీలలో రిలీవ్ కాకుండా మిగిలిపోయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, జి.ఓ. 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వెంటనే స్థానిక జిల్లాలకు పంపాలని, ప్రాథమిక విద్య బలోపేతానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల వెంకటేశం, జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, మండల విద్యాధికారులు మేక నాగయ్య, రాజేంద్రప్రసాద్, కోట మల్లయ్య, టీఎస్ యుటిఎఫ్ శాలిగౌరారం అధ్యక్షుడు రాగి రాకేష్ కుమార్, కేతపల్లి అధ్యక్షులు బచ్చుపల్లి మధు, శాలిగౌరారం డిటిఎఫ్ అధ్యక్షులు బందెల సైదులు, పి ఆర్ టియు అధ్యక్షులు పున్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పదేండ్ల పాటు అమరుల ఆశయాలు కాలగర్భంలో కలిశాయి

- టీజెఎస్ ప్లీనరీలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-సూర్యాపేట



ఏ ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందో ఆ ఆశయాలను గత పాలకులు పదేళ్ల కాలం పాటు అణగద్రొక్కారని తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు,శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.శనివారం సాయంత్రం స్థానిక జె ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా పార్టీ ప్లీనరీ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన అమరుల ఆత్మ బలిదానాల కుటుంబాలను ఆదుకోవాలని ప్రశ్నించిన ప్రజా గొంతు నొక్కిన నాటి ప్రభుత్వ బాధ్యులు నేడు వారి చేతులోనే రాజకీయ బలిదానం అయ్యారని విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం వారి కుటుంబాలను ఏమర్చిందని ఆరోపించారు. నాటి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు నిధులు సమకూర్చారని విమర్శించారు.వరుణుడు కరుణ వల్ల తెలంగాణ కి జలకళ వస్తే అట్టి నీళ్ళను కూడా తామే ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు.అదే నీళ్ళ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.70 వేల కోట్లు అంచనా వేసి రూ.1 లక్ష 20 వేల కోట్లతో నిర్మాణం పూర్తి చేశారని తేల్చి చెప్పారన్నారు. అయినప్పటికీ వారి అక్రమాలు,కమీషన్ల వల్ల కాళేశ్వరం నేడు ఎందుకు పనికి రాకుండా పోయిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అర్థమయ్యేలా, అవి అర్హులకు చేకూరేలా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గట్ల రమా శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ ప్లీనరీలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇన్చార్జి కుంట్ల ధర్మార్జున్, మొగంపల్లి ఆశప్ప,నాయకులు సర్దార్ వినయ్ కుమార్, నారబోయిన కిరణ్ కుమార్, బొడ్డు శంకర్, బచ్చలికూరి గోపి,వీరేశ్ నాయక్, కృష్ణారెడ్డి, చంద్రకాంత్,వినయ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-మద్దిరాల



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు పాక్షికంగా జరుగుతున్నాయని ,పూర్తి స్థాయి లో అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి డిమాండ్ చేశారు. శనివారం మద్దిరాల మండలం మామిళ్ళ మడవ, రెడ్డిగూడెం గ్రామాల్లో జరిగిన పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అనేకమంది ప్రజలకు పెన్షన్లు, రేషన్ కార్డులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు సరిగా లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం రెడ్డి గూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా పెరమల్ల మోషన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ గ్రామ శాఖ నాయకులు కొంపెల్లి నాగయ్య,బూర్గుల రాజా రాం,బూర్గుల సామేల్ ఉయ్యాల నాగయ్య భిక్షం సిరిపంగి ఏడుకొండలు షేకు ఖాజాబీ పున్నమ్మ చంద్రయ్య వీరయ్య రాములమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

రైతు పండించిన పంటలకు 50 శాతం మద్దతు ధర ఇవ్వాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డిమాండ్

నవతెలంగాణ-దేవరకొండ

పంటలకు కనీస మద్దతు ధర 50 శాతం ప్రాతిపదికన ఇచ్చేందుకు చట్టబద్ధత కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ శాఖ మహాసభ స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారంతోపాటు అన్ని పంటలకు గ్యారెంటీ సేకరణతో సి2ప్లస్50 శాతంతో కూడిన ఎంఎస్‌పి చట్టబద్ధంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణభారం నుండి విముక్తి కల్పించి రైతు ఆత్మహత్యలకు ముగింపు పలకడానికి చర్యలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని కోరారు. సమగ్ర రుణమాఫీ చేయాలని విద్యుత్ రంగం ప్రైవేటీకరణ ఆపి. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు. ప్రభుత్వ రంగం కింద అన్ని పంటలకు, పశుపోషణకు సమగ్ర బీమా కవరేజీ ఇవ్వడంతో పాటు రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల పిఎంఎఫ్‌బివై పథకాన్ని సవరణ చేయాలన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులందరికీ నెలకు రూ.10 వేలు చొప్పున పెన్షన్ ఇవ్వాలన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రాజెక్టులు రోడ్లు విస్తరణ కంపెనీల నిర్మాణం కోసం చేపడుతున్న సందర్భములో భూములు కోల్పోతున్న బాధితులకు భూసేకరణ, పునరావాస చట్టం-2013ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య. నాయకులు బిసిలి లింగయ్య .ఓ. యాదగిరి, .బుడిగ వెంకటేశం ,ఎంపీ ఎగ్బాల్, అంకూరి బిక్షం, లింగం ,మైనం నరసింహ, నల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో కవితల పోటీ

- దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి
- కరపత్రం ఆవిష్కరించిన డా. కృష్ణ కౌండిన్య

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు కవితల పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ సాహితీ ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య తెలిపారు. శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల ఆవరణలో దశాబ్ది ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణ కౌండిన్య, సంఘం అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు తెలంగాణ సాహితీ కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు రచనల పట్ల, కవిత్వం పట్ల , సాహిత్యం పట్ల ఆసక్తిని కలిగించి భవిష్యత్‌లో ఉత్తమ రచయితలుగా, కవులుగా తీర్చిదిద్దేందుకు ఇది దోహద పడుతుందన్నారు. ఈ పోటీలకు కవితలను 'సునిశిత ప్రేమ భావన', 'స్నేహం', 'తల్లిదండ్రుల అనురాగం', 'పర్యావరణం' ఇతర సామాజిక అంశాలను తీసుకొని ఏదైనా ఒక అంశంపై కవిత రాయాలన్నారు. ఉత్తమ కవితలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఐదు ప్రోత్సాహక బహుమతులతో పాటు సత్కారాలు ఉంటాయన్నారు. ఈ కవితలను పంపడానికి ఆఖరు తేదీ 20-10-2024. కవితలను telanganasahithinlg2024 @gmail.com మెయిల్‌కు పంపాలని కోరారు. విజేతలకు నవంబర్ 3వ తేదీన నల్లగొండలో జరిగే దశాబ్ది ఉత్సవాల్లో బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 98482 28004, 9912359345 9908059234 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహ్మద్ హసేన, సహాయ కార్యదర్శి పి.మట్టయ్య, గేర నర్సింహ, సిలివేరు లింగమూర్తి, ఎం. లింగస్వామి, పెరుమాళ్ల ఆనంద్, సాగర్ల సత్తయ్య, పి.నర్సింహ, దాసోజు జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, రవికుమార్, లక్ష్మల్ల మధు, రఘువరన్, రజనీకాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కాందిశీకుల భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ,సబ్ కలెక్టర్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలలోని భూ సమస్యల పైనా పైలేట్ ప్రాజెక్ట్ భాగంగా శనివారం వివిధ సర్వే నెంబర్లు 12, 14,28, 60, 222, లో కాంధీశీకుల భూములు, ప్రభుత్వ భూములు, అటవీ భూములను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఏభూములైన కాస్తూ, ఖబ్జా లో ఉన్నా రైతులందరికి పట్టాలు అందజేస్తామన్నారు.ఇప్పటి వరకు చేసిన భూ సర్వే గురించి చర్చించి, చేయని సర్వే నెంబర్ లో ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని సర్వేయర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ సుబ్రమణ్య, ల్యాండ్ రికార్డు ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ రమణయ్య, యువజన కాంగ్రెస్ నేత మేరావత్ మునినాయక్,శ్రీను నాయక్, పరమేష్ నాయక్, బిచ్యాలు నాయక్, పలువురు సర్వేయర్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ... ప్రతి విద్యార్థి బాధ్యత

నవతెలంగాణ -దేవరకొండ

చదువుతోపాటు పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రతి విద్యార్థి బాధ్యత అని స్థానిక ఎం క ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు. శనివారం పురపాలక సంఘ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఎంకెఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో వన మహోత్సవం లో భాగంగా కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందంతో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాకేష్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, కళాశాల ఉపాధ్యాయ బృందం ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గ సభ్యులుగా మండల ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నిడమానూరు

పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మండలం నుండి 8మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గా రాములు (ఎర్రబెల్లి) అమిరెడ్డి వెంకట్ రెడ్డి (ముకుందాపురం) జిల్లా ఉపాధ్యక్షులు గా శ్రీధర్ (ఉట్కూరు) రవికాంత్ రెడ్డి (వెనిగండ్ల)జిల్లా కార్యదర్శులుగా మల్లారెడ్డి (ఎర్రబెల్లి) నాగయ్య (తుమ్మడం)జిల్లా మహిళా కార్యదర్శి గా శ్యామల (గుంటిపల్లి) జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గా శ్రీహరి (సోమోరి గూడెం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా మండలం నిండి ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులకు పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శి పాంపాటి శ్రీనివాసులు మంత్రాల సురేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

స్వచ్ఛత హి సేవ అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-చండూరు

స్వచ్ఛ-భారత్ స్వచ్ఛ-తెలంగాణలో భాగంగా స్థానిక మున్సిపాలిటీలోని సన్ షైన్ హై స్కూల్ లో శనివారం పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రథమ బహుమతి స్నిఖిత, ద్వితీయ బహుమతి పార్థు నందిని సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛత, పరిశుభ్రత, పచ్చదనము గురించి వివరించారు. మన పరిసరాలు స్వచ్ఛంగా ఉండడం ద్వారా మన మనసు కూడా స్వచ్ఛంగా ఉండి మన పెరుగుదలకు మరియు ఉన్నత స్థాయికి వెళ్లడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భారతదేశాన్ని స్వచ్ఛభారత్‌గా మార్చుతామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులందరూ కలిసి భారతదేశాకారంలో మరియు లిస్వచ్ఛత హీ సేవ (స్హెచ్స్)అక్షరమాల ఆకారంలో ఆసీనులైనారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవి కాంత్, మున్సిపాలిటీ అధికారులు అరవింద్, యాదయ్య, విజయలక్ష్మి మరియు లతీఫ్ పాషా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అర్హులైన మైనార్టీల కు వివిధ రంగాలలో వృత్తి శిక్షణ ఇచ్చేందుకు వృత్తి శిక్షణ సంస్థలను నియమించుటకు ప్రభుత్వ, ప్రైవేటు శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి విజయేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి శిక్షణ సంస్థలు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఎన్ ఎస్ డి సి) లేదా టాస్క్, ఈజి యమ్ యమ్ లేదా, మెప్మా తో గుర్తింపు, అనుసంధానము అయి ఉండాలని తెలిపారు. అంతేకాకుండా స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ తో గుర్తింపు పొంది ఉండలని పేర్కొన్నారు.అర్హత, ఆసక్తి కలిగిన వృత్తి శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను కలెక్టర్ ఆఫీసు లో గల జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, నల్లగొండ కార్యాలయంలో అక్టోబర్ 5వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు సమర్పించాలని తెలిపారు.ఇతర వివరాలకు 9494345471,79811 96060 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

అచ్చిరెడ్డికి నివాళులర్పించిన మాజీ మంత్రి జానారెడ్డి



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన చెన్ను అచ్చిరెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని శనివారం బట్టుగూడెం గ్రామంలో మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతపరం కుటుంభ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అచ్చిరెడ్డి మృతి పార్టీకి తీరని లేటు అని అతను పార్టీలో ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్‌కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు,గాలి సైదిరెడ్డి,సంతోష్,కూన్ రెడ్డి వెంకట్ రెడ్డి, నక్కల విజయందర్ రెడ్డి,మాజీ ఎంపీటీలు కత్తి రమణమ్మ వెంకట్ రెడ్డి, కత్తి మహాలక్ష్మి ముత్యాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

రవీందర్ రెడ్డి అకాలమరణం బాధాకరమం

- **ఎమ్మెల్యే:బాలు నాయక్**

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

కూన్‌రెడ్డి రవీందర్ రెడ్డి అకాలమరణం బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ఉమ్మడి మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గున్‌రెడ్డి నారాయణరెడ్డి కుమారుడు గున్‌రెడ్డి రవీందర్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం మృతుని స్వగ్రామం పోల్కంపల్లిలోని నివాసంలో భౌతిక కాయంపై ఎమ్మెల్యే పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మెన్ తేర మణిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్యయాదవ్, మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాపరెడ్డి, తేర సత్యనారాయణరెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెరమటి సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గాయాలపాలైన కార్మికురాలను ఆదుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ-క్లాక్‌టవర్

వంట చేస్తూ ప్రమాదవశాత్తు గాయాల పాలైన కార్మికురాలని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికురాలిని ఆదుకోవాలని కోరుతూ శనివారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేదీ 27 సెప్టెంబర్ మిర్యాలగూడ పట్టణ కేంద్రం 21వ వార్డు బాపూజీ నగర్లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో దుర్గ, మంగమ్మలు వంట చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పప్పు కుక్కరు పేలి రూపని మంగమ్మకు శరీరం, రెండు కాళ్ళకు తీవ్రమైన గాయాలైనాయన్నారు. గాయాలు మానడానికి సుమారుగా రెండు నెలలు బెడ్ రెస్ట్ అవసరమని అందుకుగాను 50 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్ అనడంతో నిరుపేద అయిన కార్మికురాలు మంగమ్మ ను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వరికుప్పల ముత్యాలు కుటుంబ సభ్యులు రూపని పాపయ్య, జీడిమెట్ల సైదులు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు బెల్టు షాపుల పై ఉన్న శ్రద్ధ హామీలపై లేదు

- **బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్**

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బెల్ట్ షాపులపై ఉన్న శ్రద్ధ ఎన్నికల్లో ఇచ్చిన హామీల పై లేదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజవర్గంలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగిన పదేపదే బెల్ట్ షాపుల ప్రస్తావనే తీసుకొస్తున్నారని,ఆరు గ్యారంటీల ఊసే ఎత్తటం లేదని, తక్షణమే ఎమ్మెల్యే ఆరు గ్యారంటీ అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.ఇంకా పూర్తిస్థాయిల ో రుణమాఫీ కాక రోజుల తరబడి రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని,రైతుబంధు సాయం అందక పంట పెట్టుబడుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బెల్ట్ షాపుల విషయంలో మండల తహసీల్దార్ అమాయకులను బెదిరిస్తూ బైండోవర్ అంటూ జరిమానాలు విధిస్తున్నారని,వైన్ షాప్ పక్కనే ఉన్న సిట్టింగ్ రూమ్ లను కూడా రద్దు చేయాలని పేర్కొన్నారు.



అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికైన గాలి శ్యాం ప్రసాద్

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉరే ఎంతటి ఉన్నత లక్ష్యాలనయినా అందుకోవచ్చని గాలి శ్యాంప్రసాద్ నిరూపించాడు. నల్గొండ పట్టణంలో జీవనోపాధి కోసం ఆప్టికల్ షాప్ నడుపుతున్న గాలి నరసింహ కుమారుడు గాలి శ్యాం ప్రసాద్ ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. శ్యాం ప్రసాద్ తన ప్రాథమిక విద్యనంత నల్గొండ పట్టణంలో పూర్తి చేశారు. హైదరాబాద్ లో ఇంటర్ పూర్తయిన అనంతరం, ఎన్ఐటి వరంగల్ లో తన ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎన్‌టీపీసీ ఎన్‌మెచ్‌పీసీ పాలిటెక్నిక్ లెక్చరర్, డిఆర్డిఓ సైంటిస్ట్, గ్రూప్ ఫోర్ ఉద్యోగాలకు సైతం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గాలి శ్యాంప్రసాద్ తండ్రినరసింహ నవతెలంగాణ తో మాట్లాడుతూ చదువుల్లో ఎప్పుడూ చురుగ్గా ఉండే మా అబ్బాయి సాధించిన విజయానికి గర్వపడుతున్నామని అన్నారు. విద్యార్థులందరూ పట్టుదలతో కష్టపడి చదివి రాష్ట్ర, దేశ అభివృద్ధిలో తమదైన ముద్ర వేయాలన్నారు.



ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో అండర్‌డ్రయినేజీని నిర్మించాలి

నవతెలంగాణ-మోటకొండూర్



ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో అండర్‌డ్రయినేజీని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జయ రాములు ప్రభుత్వ అధికారులను కోరారు.శనివారం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఆ పార్టీ శాఖ మహాసభ దేవరాజు పోషయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ గ్రామం నుండి మండలకేంద్రానికి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేదన్నారు.గ్రామంలో మురుగునీరు వీధులలో ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా కొమ్మగాని దశరథను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజు పోచయ్య, బోడ అంజయ్య, తోటి మహేష్, కొమ్మ గాని శశిరేఖ, కొమ్మగాని రమణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి లోక్ అదాలతే మంచి వేదిక

నవతెలంగాణ-రామన్నపేట

సమస్యల పరిష్కారానికి లోక్ అదాలత్‌కు మించిన వేదిక లేదని, లోక్ అదాలత్ ను ఉపయోగించుకోవాలని, రాజీమార్గమే రాజా మార్గమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకటరెడ్డి, శ్రవణ్‌కుమార్, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, జినకల ప్రభాకర్, బల్ల డేవిడ్, పీపీ ఖాజాఅలీ, యాదసు యాదయ్య, దినేష్ స్వామి, రమేష్, అజీజ్, రెండు కోర్టుల సూపరింటెండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది క్లైంట్లు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ వాడకంలో స్వయం నియంత్రణ పాటించాలి

నవతెలంగాణ-రామన్నపేట

ప్లాస్టిక్ వాడకంలో ఎవరికివారు స్వయం నియంత్రణ పాటించాలని, తద్వారా ప్లాస్టిక్ వాడకం దానంతట అదే తగ్గిపోతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్ ఖానం అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం సహకారంతో శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో ప్లాస్టిక్ ఏరి వేయడం, చెత్తాచెదారం తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ నిర్మూలన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ప్రవీణ్‌సింగ్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వర్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నబాబు, అధ్యాపకులు డాక్టర్ సునీత, డాక్టర్ నీలిమ, డాక్టర్ రవీందర్, డాక్టర్ రాచమల్లు శ్రీనివాస్, డాక్టర్ కిషన్, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ రత్న మంజుల, సతీష్, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



కష్టజీవులకు అండగా నిలిచేది సీపీఐ(ఎం) మాత్రమే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె



నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ కష్ట జీవుల హక్కుల కోసం ఉద్యమించేది సీపీఐ(ఎం) మాత్రమే అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్నవ్యవసాయ కార్మికుల,రైతుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమాలు చేసేది సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీ స్కీములను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా నేటికీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా కొండ భాస్కర్, మహిళా శాఖ కార్యదర్శిగా రెడ్డి మల్ల ఇందిర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులుకక్కిరేణి సత్యనారాయణ,కొండ రాములు,చర్లపల్లి మల్లయ్య,బానోతు లచ్చిరాం, గుగులోతు కృష్ణ, గ్రామ కార్యదర్శికొండ భాస్కర్ పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో శరవేగంగా అభివృద్ధి

- 14 నెలల్లో పనులు అన్ని పూర్తి
- మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాబోయే 14 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. పట్టణంలో 186 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నడుస్తున్నాయని, 55 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ బకాయిలను కూడా ఇటీవలే క్లియర్ చేశామని అన్నారు. అమృత్ పథకం కింద త్రాగునీటి ట్యాంకుల పనులు వేగవంతంగా నడుస్తున్నాయని వివరించారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి సహకారంతో పనులన్నీ సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. వివిధ పనుల నిమిత్తం 238 కోట్లకు ప్రతిపాదనలను పంపించామని త్వరలోనే వస్తాయని అన్నారు. మంత్రి సహకారంతో సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసామని, శివారు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. 21 కోట్లతో వరద కాలువలను నిర్మిస్తున్నామని, ఏ మున్సిపాలిటీకి లేని నిధులు నల్లగొండకు తీసుకువచ్చామని అన్నారు. నల్లగొండ పట్టణంలో కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో ఒకేసారి అభివృద్ధి పనులను ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఈఈ రాములు, పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

బంజారా సంఘం అధ్యక్షునిగా దస్రునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండల బంజారా సేవా సంఘం కమిటీ అధ్యక్షునిగా రమావత్ దసురు నాయక్ను ఎన్నుకున్నట్లు శనివారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని మల్లెల గట్టు బంజారా భవన్లో జరిగినటువంటి ఆయా పార్టీల బంజారా సంఘం నాయకుల సమక్షంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షులుగా నేనా వత్. శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా రమావత్ లక్ష్మణ్ నాయక్, ఇస్లావత్ రమేష్ నాయక్, ఆర్. తులసి రామ్ నాయక్, ఉపాధ్యక్షులుగా నేనావత్ బద్దు నాయక్, పాండు నాయక్, అధికార ప్రతినిధిగా ఎం. పాండు నాయక్, సహాయ కార్యదర్శిగా ఏ. భాస్కర్, కే. భీమా నాయకులను, తదితర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామన్నారు.

సృజనాత్మకతతో వ్యవహరిస్తే సినిమా రంగంలో చాలా అవకాశాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

యువతీ, యువకులు సృజనాత్మకతతో వ్యవహరిస్తే సినిమా రంగంలో చాలా అవకాశాలు ఉన్నాయని విజేత కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ అన్నారు. పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో టీవీ ప్రభాకర్ నేతృత్వంలో రూపుదిద్దుకున్న 'రామ్ నగర్ బన్నీ' సినిమా ప్రోమో కార్యక్రమం నిర్వహించారు. ఈ సినిమాలో ప్రభాకర్ కొడుకు హీరోగా నటించారు. హీరోయిన్ కూడా తెలుగమ్మాయి కావడం విశేషం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత సరియైన మార్గ దర్శకాలు లేక గమ్యం లేక ఆందోళన కరమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. తమ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలే కాక వినోదాత్మకమైన సినిమా రంగంలో రాణించడానికి అవసరమైన వనరులు తమ కళాశాలలో ఉన్నాయన్నారు.అలాగే ఈ సినిమా ను తమ కుటుంబ సభ్యులతో కలిసి వీక్షిస్తామని చెప్పారు.టీవీ ప్రభాకర్ మాట్లాడుతూ సినిమా ప్రపంచం విజేత కళాశాల ముంగిటకు వచ్చిందని,తన జీవితంలో నాటక రంగంలో రాణించడానికి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నానని తెలిపారు.తన వారసుడిగా తన కుమారుడు ఈ సినిమా లో హీరోగా నటించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి యువతకు సృజనాత్మకత ఎక్కువని వారు ఈ రంగాన్ని ఎంచుకొని ముందుకు వస్తే అవసరమైన తోడ్పాటును అందిస్తానని చెప్పారు. హీరో చంద్రహాస్ మాట్లాడుతూ అత్యంత పిన్న వయసులో సినిమా రంగంలో రాణిస్తున్నందుకు సంతోషంగా ఉందని, దానికి తగిన తోడ్పాటు, ధైర్యం మానాన్న అన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతీ యువకులు ఈ రంగాన్ని ఎంచుకుని తల్లి దండ్రుల కలల నెరవేర్చాలని కోరారు. అక్టోబర్ 4 న విడుదలయ్యే నా సినిమా ను అందరూ వీక్షించి సినిమా రంగంలో నేను ఎదగాడానికి కావలసిన తోడ్పాటు ను అందించాలన్నారు.అనంతరం చంద్ర హాస్ స్టెప్పులు వేసి, డైలాగులతో ప్రాంగణంలో అదరగొట్టారు. అనంతరం వారిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పారామెడికల్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, సినిమా బృందం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నూతన విద్యా విధానంలో మతపరమైన పాఠ్యాంశాలకు చోటివ్వొద్దు

నవతెలంగాణ-ఆలేరుటౌను

నూతన విద్యా విధానంలో మతపరమైన అంశాలకు చోటివ్వొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ అన్నారు. మండలకేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 117వ జయంతిని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్, సభ్యులు చింతకింది మల్లికార్జున్, మద్దెల సాయి, గణేష్, విద్యార్థులు కల్యాణి, స్వాతి, లేఖన, మౌనిక, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని డీవైఎఫ్ఐ ఆలేరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వడ్డేమాన్ విప్లవ్, బొనగిరి గణేష్ అన్నారు.మండలకేంద్రంలో భగత్‌సింగ్ 117వ జయంతిని పురస్కరించుకొని, ప్రజాసంఘాల భవనంలో ఆ సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు మాదాని నవీన్, మొరగాడి మౌర్య, కొన్న భరత్, కడియం గణేష్, రాజు, మహేష్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 30వ తేదీన చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ సభ్యులు ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ టంగుటూరు గ్రామ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్, జిల్లా నాయకులు ఎలగందుల సిద్దులు, నల్ల నర్సింగరావు, మారుజోడు చంద్రయ్య, కట్టా మోహన్‌రెడ్డి, కల్లేపు నర్సింహులు, నిమ్మలసారయ్య, భూపల్లెఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా ప్రదర్శన

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు రూపొందించిన ఎన్నికల జాబితాను శనివారం మిర్యాలగూడ ఎంపిడివో కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచారు. జాబితా ప్రతులు ప్రదర్శించిన ఎంపిడివో శేషగిరిశర్మ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ మండలం పరిధిలోని గ్రామపంచాయతీల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాను కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. మొత్తం 46 గ్రామ పంచాయతీలు 394 వార్డులలో 54,468 మంది ఓటర్లగా నమోదు అయినట్లు ఎంపిడివో పేర్కొన్నారు. జాబితా ప్రదర్శనను నాయకులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లోక్ అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

లోక్అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకొని కేసులను సత్వరం పరిష్కరించుకోవాలని నకిరేకల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్ కోరారు. శనివారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకున్నట్లయితే ఇరువైపులా కక్షిదారులు గెలిచినట్లు అవుతుందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 118 క్రిమినల్ కేసులు, 10 సివిల్ కేసులు రాజీ కుదర్చడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూజర్ల శంభయ్య, న్యాయవాదులు, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రజాకవి గుర్రం జాషువా 129వ జయంతిని శనివారం మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శిరీష జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. జాషువా కులమతాలకు అతీతంగా పేద ప్రజల కోసం పోరాడిన కవి అని అన్నారు. నేట్ యువత జాషువాను ఆదర్శంగా తీసుకోని ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై.దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, జలరాం, చంద్రకళ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూలో పీహెచ్‌డీకి ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మొట్టమొదటిసారి వివిధ కోర్సుల్లో పీహెచ్‌డీ 2022-23, 23-24 ప్రవేశానికి పరీక్ష నిర్వహించి, మౌఖిక పరీక్ష అనంతరం ఆయా విభాగాల్లో ఎంపికైన అభ్యర్థుల జాబితాను డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి శనివారం విడుదల చేశారు. అత్యధికంగా ఎంబీఏ లో 33 మంది, కామర్స్ విభాగంలో 9, బయో కెమిస్ట్రీ 2 బయోటెక్నాలజీ 4, గణితం 6, రసాయన శాస్త్రం 6, సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్‌లో ఇద్దరు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీరు సంబంధిత విభాగంలోని అధ్యాపకుల పర్యవేక్షణలో సమాకాలినా ఐచిక అంశాన్ని ఎంచుకొని పరిశోధన చేయనున్నట్లు ఆయన తెలిపారు.

సంపూర్ణ ఆహారంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కిశోర బాలికలకు గర్భిణీలకు బాలింతలకు సంపూర్ణ ఆహారంతోనే ఆరోగ్యమని ఐసిడిఎస్ నకిరేకల్ సిడిపిఓ అస్రా అంజుమ్ పేర్కొన్నారు మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామంలో పోషణ మాసం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆకుకూరలు పండ్లు నిత్యం భోజనంలో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంజలి, అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాజీ శాంతికి మార్గం

- **ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రవీందర్**

నవతెలంగాణ-దేవరకొండ

రాజీ అనేది శాంతి కి ఉత్తమ మార్గమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ దేవరకొండ పి.రవీందర్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సివిల్ కేసులలో రాజీ పడే అవకాశాన్ని ఊహించుకోవాలన్నారు. క్రిమినల్ మరియు ఇతర కేసులు రాజి కుదుర్చుకొని డబ్బు ,సమయాన్ని వృధా కాకుండా చేసుకోవచ్చు అన్నారు. 676 కేసులు రాజీ పడగా వాటిలో 6 క్రిమినల్ కేసులు మిగిలిన 670 సివిల్ కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె వి. ఎస్ .హరీష్ బాబు, జూనియర్ జడ్జి పొట్ట చెన్నయ్య, దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు, సిఐ నరసింహులు, లోక్ అదాలత్ సభ్యులు ఎన్. లోహిత్ రెడ్డి, సివి భాస్కర్ ,ఎల్కే దుర్గా, వి. రమేష్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల కోఆర్డినేటర్‌గా, అసిస్టెంట్ కంట్రోలర్‌గా అదనపు బాధ్యతలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల అసిస్టెంట్ కంట్రోలర్‌గా రామచందర్ గౌడ్, కోఆర్డినేటర్ డా బిక్షమయ్య నియామకమయ్యారు. ఉపాకులపతి నవీన్ మిట్టల్ ఆదేశానుసారం రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇరువురు మూడు నెలలు పాటు సేవలు అందించనున్నారు. ప్రస్తుతం డా మెరుగు రాంచందరుగౌడ్ బయోకెమిస్ట్రీ, డా భిక్షమయ్య భౌతిక శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా సేవలు అందిస్తున్నారు.

ఘనంగా లతీఫ్‌షా ఉల్లా ఖాద్రి దర్గా ఉత్సవాలు

- **మున్సిపల్ చైర్మెన్‌బుర్రి శ్రీనివాస్ రెడ్డి**
- **నల్లగొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా అక్టోబర్ 17న జరిగే లతీఫ్ షా ఉల్లాఖాద్రి దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఉర్సు కమిటీకి సూచించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ దామన్ దర్గా ప్రాంగణంలో ఉర్సు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎంతో ఘననీ యమైన చరిత్ర గల సయ్యద్ లతీఫ్ షా వలి ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చుకోవాలని ఉరుసుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లకు నల్లగొండ మున్సిపాలిటీ సహకరిస్తుందని తెలిపారు. దర్గా మరమ్మత్తుల కు దాదాపు తొమ్మిది లక్షలు వరకు కేటాయించడం జరిగిందని వివరించారు. కుల మతాలకు అతీతంగా నిర్వహించే ఉర్సును పట్టణ ప్రజలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి అధిక ప్రజలు వస్తున్నారని అందువల్ల ఎటువంటి లోటు రాకుండా ఏర్పాట్లు చేయిస్తామని తెలిపారు. అనంతరం పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ అక్టోబర్ 17 న ఉత్సవాలు ప్రారంభమవుతాయని,దాదాపు 30 రోజులు ఉర్సు ఉత్స వాలు జరుగుతాయని, స్థానిక మదీనా మసీదు నుంచి గంధంను నల్లగొండ పలు ప్రాంతాలలో ఊరేగింపు జరుగుతుందని అనంతరం దర్గాకు సమర్పించి ఉత్సవాలు జరుగుతాయని తెలియజేశారు. పట్టణ ప్రజలు కుల మతాలకు అతీతంగా పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ నవీన్ గౌడ్, కౌన్సిలర్లు సయ్యద్ సమద్, ఫసాద్ అలీ బాబా, మహబూబ్ ఆలీ(ఇంతియాజ్), కొమ్ము శంకర్, సిపిఎం నాయకులు సయ్యద్ హాషం, ఉర్సు కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ జాఫర్, ఇంతియాజ్ హుస్సేన్, మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ మసీఉద్దీన్ అడ్వకేట్, ఎక్స్ ఉర్దూ అకాడమీ మెంబర్ బాబా జీయా యావుద్దీన్, ఈనాందర్, ముతవల్లీ సయ్యద్ రషీద్ ఖాద్రి, సయ్యద్ సమీ ఉల్లా ఖాద్రి, గౌస్ ఖాద్రి, సల్మాన్ ఖాద్రి, తబ్రేస్ ఖాద్రి, ఓవైస్ ఖాద్రి, సుఫియాన్ ఖాద్రీ, కమిటీ సభ్యులు మొహమ్మద్ ఫెరోజ్ అలీ, మొహమ్మద్ నసీర్, మహమ్మద్ ఆరిఫ్, ఉర్సు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 25 ను రద్దు చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ జిల్లా గడియారం సెంటర్ వద్ద టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ... జి.ఓ.యంయస్ నెం.25ను గతములో ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించడము వలన నిలుపుదల చేసినారు. ప్రస్తుతం సర్దుబాటు నిమిత్తం విడుదల చేసిన ఆర్సి నెం.1267 ఉత్తర్వులు కూడా శాస్త్రీయంగా లేవని అభిప్రాయ పడుతూ, ఇట్టి ఉత్తర్వులను సవరణ చేసి బోధనకు ఆటంకం లేకుండా సవరణ ఉత్తర్వులు ఇవ్వాలని, తరగతికి ఒక గది, గదికొక ఉపాధ్యాయుడు ఉండాలని మీరు చెప్పిన నిబంధనలను అమలుచేయక పోవటాన్ని యుయసిపిసి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. 11 మంది విద్యార్థులున్నా, ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరు ఉపాధ్యాయులే అనడం అసంబద్ధంగా ఉన్నది. పాఠశాల వ్యవస్థలో సరిపోయే ఉపాధ్యాయులు ఉన్నప్పటికినీ అస్తవ్యస్త విధానం వలన విద్య కుంటుపడుతున్నది. విద్యా ప్రమాణాలు కూడా మరింత దెబ్బతినే అవకాశమున్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ జీవోను సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా, 20 మందికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున ప్రాథమిక పాఠశాలల్లో, ఉన్నత పాఠశాలల్లో ఒక సెక్షన్కు ఒక పాటర్న్ చొప్పున ఉండు విధంగా ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఈ శనివారం రోజున నల్లగొండ గడియారం సెంటర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించనైనది. జీవో నెంబర్ 25న సవరించాలని కోరుతూ యూఎస్పీసీ నుండి నల్లగొండ జిల్లా కలెక్టర్కు మెమొరం నమ్మును సమర్పించారు. ఉపాధ్యాయుల ఆందోళనను ప్రభుత్వానికి నివేదించి ఈ క్రింది సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు కోరారు.

పరిష్కరించాల్సిన సమస్యలు

1. జి.ఓ. నెం. 25 ను సవరించిన తర్వాతనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి.
2. బదిలీ కాబడి, రీలివ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రీలివ్ చేసి, నూతన పాఠశాలలో విద్యార్థులకనుగుణంగా సర్దుబాటు చేయాలి.
3. బదిలీలు పదోన్నతుల అప్పీళ్ళను సానుకూలంగా పరిష్కరించాలి..
4. బోధనేతర పనులు, పాఠశాలల పర్యవేక్షణ నిమిత్తము ప్రతి ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.
5. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి.
6. ఆంగ్లము మరియు తెలుగు మీడియం ఉన్న పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయులను ఆయా మీడియంకు వేరువేరుగా ఉండాలి.

ఈ కార్యక్రమంలో USPC నాయకులు ఎడ్ల సైదులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, రత్తయ్య టిపిటి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎండి పురుషీద్ భయ్యా ఎటిఎం జిల్లా అధ్యక్షులు తోపాటు పి వెంకలు, నర్రా శేఖర్ రెడ్డి, రత్తయ్య, రామదాసు, ఏడుకొండలు జిహెచ్ఎం మంగళ నాయక్, వరలక్ష్మి, జగతి, జె.రమణమ్మ, గేర నరసింహ, ఎం శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, ఫిరోజ్ షేర్ బుక్, వెంకటేశ్వర్లు, కే వీరయ్య అంజయ్య, సత్యం, శ్యామ్, మధుసూదన్, వివిధ రంగాల మండల బాధ్యులు పాల్గొన్నారు.

హైడ్రా పేరిట ప్రజలను భయ ప్రాంతాలకు గురి చేయవద్దు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

చెరువులు ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పేరిట ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేయొద్దని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులు సర్వే నిర్వహించి మార్కింగ్ ప్రారంభం చేయుట మంచి పరిమాణం అయినప్పటికీ ఆ ప్రాంతంలో అక్రమంగా ఆక్రమణలు జరిపిన బడా రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి స్వాధీనం చేసుకోవాలని పేద, మధ్యతరగతి, రిక్షా కార్మికులు పైసా పైసా కూడా పెట్టి ఖరీదు చేసుకున్నవారు ఇండ్లు కట్టుకున్నారు.ఎలాంటి ఆధారం లేని పేదల నిర్మాణం చేసుకున్న ఇండ్లను ముందుగా గుర్తించి వారికి అవగాహన కల్పించి పునరావాస కేంద్రం ఏర్పాటు చేసిన తర్వాతనే ఆ స్థలాల జోలికి వెళ్లాలని ఆయన అధికారులకు డిమాండ్ చేశారు. అనేకమంది ఆ ప్రాంత ప్రజలు మానసిక ఆందోళనకు గురై భయభ్రాంతులతో దిక్కుతోచని స్థితిలో ఉన్న వారందరినీ అధికారులు వారిని గుర్తించి వారి అనుమానాలను నివృత్తి చేయాలని అన్నారు.

మండల ఓటర్ జాబితాను విడుదల

నవతెలంగాణ-నూతనకల్

మండలంలోని అన్ని గ్రామాల ఓటర్ జాబితాలో విడుదల చేసినట్లు ఎంపీడీవో సునీత తెలిపారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీల 166 వార్డుల వాటర్ జాబితాను విడుదల చేసి మండల పరిషత్ కార్యాలయంలో ఉంచామని తెలిపారు. మండలంలో మొత్తం ఓట్లు 28439,గాను పురుషుల ఓట్లు 14216, మహిళల ఓట్లు14223 ఉన్నట్లు తెలిపారు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఓటర్ జాబితాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హెల్త్ నర్స్ ఆఫీసర్ సామాజిక సేవా కార్యకర్త దామెర అనంతలక్ష్మి కీర్తిశేషులు ఆమె భర్త దామెర అనిల్ కుమార్ జ్ఞాపకార్థం 30 మంది విద్యార్థులకు 20వేల రూపాయల విలువ చేసే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు అదేవిధంగా పాఠశాల కళావేదికకు ఐదువేల రూపాయల విలువ గల బ్యాక్ గ్రౌండ్ కర్టన్, జీప్సీ అనాథాశ్రమంలో విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల ప్లేట్లు గ్లాసులను పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నది. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి క్రీడా దుస్తులను అందించిన దాత అనంతలక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య భజన మండలి గౌరవ అధ్యక్షులు గుండా సుశీల సభ్యులు పారేపల్లి సరస్వతి ఆకుల రాము, రజిని, బద్రీనాథ్, జానీ, వెంకటయ్య శ్రీనివాస్,చిన్నప్ప, వెంకటేశ్వర్లు, పతంజలి, శాస్త్రి, కె.వి లక్ష్మి భవాని, నాగలత, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు అరుదైన గౌరవం

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణానికి చెందిన జగిని ప్రసాద్‌కు ఢిల్లీ వరల్డ్ పీస్ ఆఫ్ యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ డాక్టరేట్ పురస్కారం దక్కింది. జగిని ప్రసాద్ స్వచ్ఛందంగా చేస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను ఆయన సేవలను గుర్తించిన ఢిల్లీ వరల్డ్ పీస్ ఆఫ్ యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ శనివారం దేశ రాజధాని ఢిల్లీలోని అశోక ఫైవ్ స్టార్ హొటల్ లో నిర్వహించిన కార్యక్రమంలో నలుగురు కేంద్రమంత్రులు, నటి శిల్పాశెట్టి యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ పట్టాను అందజేసి పురస్కార పత్రం, మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. కరోనా వంటి విపత్కర సమయంలో స్వచ్ఛందంగా పేదలకు సేవ చేసినందుకు గాను యువతలో దేశభక్తి పెంపొందించేందుకు సంతోష్ బాబు, గోపయ్య చారి విగ్రహాల ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషి చేసినందుకుగాను వారికి ఈ పురస్కారం దక్కింది.

డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం స్థానిక జనగాం క్రాస్ రోడ్ వద్ద అభిమానులు భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద వట్టే గణేష్, ఇమాంపేట మాజీ ఉపసర్పంచ్ కుంభ వెంకన్న సుజాతల ఆధ్వర్యంలో అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నే పర్తి రాజేష్, మాజీ కౌన్సిలర్ కుంభం నాగరాజు, పిల్లలమర్రి దేవాలయం మాజీ చైర్మెన్ వల్లాల సైదులు, పాతర్లపాడు మాజీ సర్పంచ్ మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ముక్కాల సుమన్, ఆవుల అంజయ్య యాదవ్, మీర్ అక్బర్, సూపర్ సైదులు, వెంకటేష్ గౌడ్, బొల్లె సైదులు, మామిడి శోభన్, చింతకాయల జానయ్య,లింగాల సైదులు, మంద లింగరాజు, వట్టే లింగరాజు, కోటేష్, వల్లాల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ డ్రామా ఫెస్టివల్లో రాష్ట్రస్థాయి ఎంపిక పట్ల అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ డ్రామా ఫెస్టివల్ లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి బి.రాములు నాయక్ అభినందించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ లో పాల్గొని వృక్షో రక్షతి రక్షత: అనే అంశం పై ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయినట్లు తెలిపారు.. విద్యార్థులచే చక్కటి డ్రామాలు తయారు చేయించి ప్రదర్శింపజేసిన సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు హరికృష్ణ, ఉమారాణిలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శివయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు, వెంకయ్య,సువర్ణలక్ష్మి,శమీమ్ సుల్తానా,ప్రశాంతి,విజయలక్ష్మి,సుధీర్ కుమార్, సీఆర్పీ రవీందర్ లు అభినందించారు.

నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా 129 వ జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నవయుగ వైతాళికుడు, కవి గుర్రం జాషువా 129వ జయంతిని నేరేడుచర్లలోని అరిబండి భవన్‌లో నిర్వహిచారు.ఆయన చిత్రపటానికి కేవీపీఎస్ జిల్లాఅధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి సమకాలిన పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేసి తాను జీవితంలో అనుభవించిన కుల వివక్ష, అంటరానితనం, అవమానాలు సామాజిక ఇతివృత్తాలుగా చేసుకొని ఆయన రచించిన కవితలు ఖడ్గ సృష్టి, శిశువు, పిరదౌసి, గబ్బిలం, స్వయంవరం, కొత్తలోకం కాందీశీకుడు వంటి కవితల ద్వారా ప్రజలను చైతన్యపరిచి సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి ఉపయోగపడ్డాయన్నారు. ఆయన అడుగుజాడల్లో కుల వివక్షత అంటరానితనం, కులనిర్మూలన,ఆత్మ గౌరవం కోసం ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధనుంజయనాయుడు, బచ్చలకూరి సుందర్‌రావు, కొదమగుండ్ల నాగేష్, సిరికొండ శ్రీను, రాచకొండఅజయ్, ఇంజమూరి వెంకటయ్య, జిలకర రామస్వామి, రాపోలునవీన్, నీలా రామ్మూర్తి, చిలకరాజు శ్రీను, ఎడ్ల సైదులు, వింజమూరు మల్లయ్య, జీడిమెట్ల రవి, వాసా శ్రీను, కొమరాజువెంకట్, అశోక్‌యాదవ్, గుర్రం సైదులు తదితరులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

చిన్న చిన్న కేసుల పరిష్కారానికి రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎం నాగరాజు అన్నారు. రాజీతో విలువైన కాలం, డబ్బు ఆదా అవుతాయని పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ వారి ఆధ్వర్యం లో శనివారం జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడారు. ఈ లోక్ అదాలత్ లో 71 సివిల్, 4530 క్రిమినల్, 120 మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 24 బాంక్ కేసులు, 38 సైబర్ క్రైమ్ కేసులు,38 - ట్రాన్స్ కో, 318 - ట్రాఫిక్ చాలాన్ కేసులు, మొత్తం - 16830 పెండింగ్ (ప్రీ లిటిగేషన్) కేసులు పరిష్కరించబడ్డాయి. ప్రమాద భీమా కేసులలో రూ.7,95,12,000 నష్టపరిహారం ఇప్పించారు.రూ. 20,26,000 బాంక్ కేసులలో రుణపరిహారం, సైబర్ క్రైమ్ కేసులో రికవరీ డబ్బులు రూ. 3,35,120 ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. దీప్తి, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ముగిసిన డివిజన్ స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2024 హుజూర్నగర్ డివిజన్ స్థాయి అండర్ 14 బాలబాలికల కబడ్డీ పోటీలు జడ్పీహెచ్ఎస్ పెంచికల్ దిన్న వేదికగా గత రెండు రోజులుగా ఆహ్లాదకర వాతావరణంలో క్రీడలు నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ క్రీడల్లోహుజూర్నగర్ ,మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, పాలకవీడు, గరిడేపల్లి మరియు నేరేడుచర్ల మండలా ల నుండి 200 మంది బాలబాలికల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో అండర్ 14 విభాగంలో ప్రథమ స్థానం మఠంపల్లి మండలం కైవసం చేసుకోక ద్వితీయ స్థానంలో నేరేడుచర్ల మండల బాలికలు నిలిచినట్లు తెలిపారు. ఈ క్రీడల నిర్వహణకు దాతలు సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వి .లచ్చయ్య మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు, గోపయ్య, శ్యాంసుందర్రావు, యాదయ్య , సిరికొండ. అనిల్ కుమార్, సైదులు, లింగయ్య, నవీన్ కుమార్ ,కోటమ్మ ,నాగమణి, బాబా మరియు గ్రామ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామగ్రిని, క్రీడ దుస్తులను శనివారం భారతీయ విద్యామందిర్ హైదరాబాద్ పాఠశాల డైరెక్టర్ చామల రమాదేవి. తండ్రిగారైన .చామల వెంకట నర్సింహ్మారెడ్డి జ్ఞాపకార్థం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగరి రాంమూర్తి, ఉపాధ్యాయులు డా చిలుముల బాల్ రెడ్డి, రవిబాబు,రేవతి ,గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగికి

15 ఏండ్ల తర్వాత నష్ట పరిహారం

నవతెలంగాణ-సూర్యాపేట



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి కుటుంబానికి శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ రికార్డ్ స్థాయిలో రూ.62 లక్షలు నష్టపరిహారం చెల్లించింది. ఈ మేరకు శనివారం స్థానిక ప్రధాన న్యాయస్థానంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా చనిపోయిన ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులకు పరిహారానికి సంబంధించి అవార్డు కాపీని అందజేశారు. వివరాల్లోకి వెళితే... ఆత్మకూరు(ఎస్) మండలం గట్టికల్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పేరం దేవయ్య శ్యాంసన్ (56) 2020 ఫిబ్రవరి 22 న తన ద్విచక్ర వాహనంపై వెల్లుతుండగా టిప్పర్ ఢీకొనడంతో రోడ్డు ప్రమాదానికి గురై చివ్వేంల మండలం కుడకుడ వద్ద మృతి చెందారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు దీన్ని సవాల్ చేస్తూ మరణించిన పేరం శ్యాంసన్ దేవయ్య రోడ్డు ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్, టిప్పర్ యజమాని శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పై మోటార్ వాహనాల చట్టం ప్రకారం దావా వేశారు. దావాకు సంబంధించి పిటిషనర్ల తరఫున న్యాయవాది గోండ్రాల అశోక్ వాదించగా, ఇన్సూరెన్స్ కంపెనీ తరఫున జే.శశిధర్ ఈ కేసు నడిపారు. కాగా ఈ దావా జిల్లా ప్రధాన న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉండగానే శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాది జై శశిధర్ మధ్యవర్తిత్వాన్ని నిర్వర్తించి ఇరుపక్షాలను ఒప్పించి ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ కంపెనీ నుండి 62 లక్షలు నష్టపరిహారం చెల్లించేలా కృషిసల్పారు. ఇన్సూరెన్స్ కంపెనీ కూడా నష్టపరిహారాన్ని చనిపోయిన ఉపాధ్యాయుడు పేరం శ్యామ్ సన్ దేవయ్య కుటుంబ సభ్యులకు చెల్లించేందుకు ఒప్పుకోవడంతో బాధిత కుటుంబ సభ్యులు రాజీ పడ్డారు.దీంతో జిల్లా ప్రధాన న్యాయస్థానంలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ గోవర్ధన్ రెడ్డి అవార్డు కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తరపు న్యాయవాది జే శశిధర్, పిటిషనర్స్ తరపు న్యాయవాది గోండ్రాల అశోక్, లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు అల్లంనేని వెంకటేశ్వరరావు, పత్తిపాక శ్రీనివాసరావు, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూకల సుదర్శన్‌రెడ్డి, డప్పుకు మల్లయ్య, న్యాయవాదులు టేకులపల్లి శ్రీనివాసరావు, బత్తిని వెంకటేశ్వర్లు, తలమల్ల హసేన్, ఏడిండ్ల అశోక్, గాదె వెంకట్ రెడ్డి, జిల్లా కోర్టుల లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ బొల్లెద్దు వెంకటరత్నం, బట్టిపల్లి ప్రవీణ్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా పట్ల ఎలాంటి భయాందోళనలు అవసరం లేదు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల ఇబ్బందులు తొలగిస్తుంది తప్ప కొత్త ఇబ్బందులు తీసుకురాదని హైడ్రా పట్ల ప్రజలు ధైర్యంగా ఉండాలని వదంతులు నమ్మవద్దని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో ఉన్న భూములను కాపాడి చెరువు విస్తీర్ణాన్ని పెంచేందుకు తీసుకువచ్చిన హైడ్రా బడా బాబులు, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల్లో కూల్చి వేసిన భవనాలు అక్రమ కట్టడాలు అన్ని ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్నవే అని తెలిపారు. చెరువు భూములను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న అక్రమార్కులు భయపడాలి తప్ప సామాన్య ప్రజలకు హైడ్రా ఏలాంటి హాని తలపెట్టదన్నారు. కొందరు అక్రమార్కులు ప్రజలతో చేరి లేని పోనివి చెప్పి వారిని ఆందోళనకు గురి చేస్తున్నారని ప్రజలు వదంతులు నమ్మవద్దని కోరారు. పేద మధ్యతరగతి ప్రజలు అప్పులు చేసి బ్యాంకు రుణాలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసి కట్టుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసని పేర్కొన్నారు. ప్రభుత్వం వారిని రోడ్డున పడేసే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో చేయదని తెలిపారు.

ఉచిత నైపుణ్యం ఉపాధికి మార్గం

నవతెలంగాణ-నూతనకల్

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకుంటూ భవితకు స్వయం ఉపాధి బాటలు వేయాలని (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్)భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉచిత నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలని ఆ సంస్థ ట్రైనర్ కరణ సాగర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో గత 15 రోజులుగా శిక్షణ ఇచ్చి వారికి పనికి ఉపయోగపడే కిట్టును ఉచితంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 రోజులకు ఒక బ్యాచ్ చొప్పున కార్మిక శాఖ పరిధిలో నమోదు అయి ఉన్నవారికి ఉచిత శిక్షణతో పాటు పని చేసేందుకు అవసరమైన కిట్టును అందిస్తున్నామని తెలిపారు శిక్షణ కాలంలో రోజుకు 300 రూపాయల చొప్పున వేతనం చెల్లిస్తూ శిక్షణ పూర్తి అయిన తర్వాత ధ్రువపత్రం అందజేస్తున్నామని అన్నారు. దీంతో గ్రామాల్లో ఉచిత శిక్షణకు కార్మికుల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఈ గ్రామంలో అనేక బ్యాచిలర్ శిక్షణ ఇచ్చామని అన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి కోరారు ఈ ఈ బ్యాచ్ లో శిక్షణ తీసుకున్న వారిలో బత్తుల నాగమల్లు బొజ్జ శ్రీను , సామ శ్యాంసుందర్ రెడ్డి ఉప్పల పరమేష్ ,తొట్ల ఉప్పలయ్య ,శేఖర్ ,సామ సాయి రెడ్డి ఉన్నారు.

హాస్యనటుడు వేణుమాధవ్ జయంతి

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడలోని 'తెర' సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో సినీ హాస్యనటుడు, కోదాడ నివాసి వేణుమాధవ్ జయంతిని శనివారం నిర్వహించారు.కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెర సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులు పార సీతయ్య పాల్గొని వేణుమాధవ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.తదనంతరం ఆయన మాట్లాడుతూ... కోదాడ పట్టణంలో వాడ వాడ వేణుమాధవ్ అడుగుజాడలు కనిపిస్తాయని, అంతేకాకుండా తన భావ భావాల చేత, మిమిక్రీ చేత, నటనతో అందరిని కడుపుబ్బ నవ్వించి రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతి పాత్రుడయ్యారన్నారు.దాదాపు 500కు పైగా సినిమాలలో నటించి అనేక అవార్డులు, సన్మానాలు పొంది రాష్ట్రానికి పేరు తీసుకువచ్చి, కోదాడ పేరుని ఉచ్చస్థితిలో నిలిపారన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడినల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ అధ్యక్షుడు అల్లంప్రభాకర్‌రెడ్డి, కళామండలి సభ్యులు షేక్ మీరా, కోలా శ్రీనివాసరావు, తోట రంగారావు, బూర సైదారావు, మాలోతు సైదానాయక్, షేక్ యాకూబ్, పాలూరి సత్యనారాయణ, చలిగంటి రామారావు,గార్లపాటి వీరారెడ్డి, సుంకర సత్యనారాయణ, బుడిగంనరేష్, సింగిల్ విండో చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, దర్శకుడు తిరూప్, సంగీత దర్శకుడు కొండలు, పబ్బా గీత, ఓరుగంటి రమాదేవి, నామా నరసింహారావు, నవీన్‌నాయక్, గోపినాయక్, చెన్న లక్ష్మి, షేక్ రజియా ,షేక్ రిజ్వానా, కనకం సైదులు పాల్గొన్నారు.

రామస్వామి మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీజేపీ మండలనాయకులు చామకూరి రామస్వామి మృతి బాధాకరమని టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు.మండలకేంద్రానికి చెందిన చామకూరి రామస్వామి మరణించగా ఆయన మృతదేహానికి శనివారం పూలమాలలేసి నివాళు లర్పించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌ఱావు, తూముల సాయి పాల్గొన్నారు.

జీవో నెంబర్ 81,85 ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-మఠంపల్లి

61 ఏండ్లు పైబడిన వీఆర్వో వారసులకు జీవో నెంబర్ 81, 85 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ శనివారం తహసీల్దార్ మంగరాథోడ్‌కు జాని,అల్లి సాహెబ్ లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలాకాలంగా తాము పనిచేస్తున్నామని, వారసులుగా తమను ఉద్యోగంలో అవకాశాలు కల్పించాలని కోరారు.